హైదరాబాద్‌లో
మితవాదుల అరెస్టు
3-వ పేజీ

ఆంధ్రపత్రిక

317043

పోస్టుజవాన్ల
రాష్ట్రసభ నిర్ణయం
4-వ పేజీ

The Andhra Patrika, Madras. } Regd No M 1118 Vol 35 No 1 THURSDAY 1ST APRIL 1948 వెల ఒక అణా { Founder: K. Nageswara Rao

పాలస్తీనాపై సమితి ధర్మకర్తృత్వానికి రష్యా ప్రాతికూల్యం

అమెరికాప్రతిపాదనపై సోవియట్ ప్రతినిధివిమర్శ

లేక్‌సక్సెస్, మార్చి 30 పాలస్తీనాపై ఐక్యరాజ్య సమితి తాత్కాలికంగా ధర్మకర్తృత్వాలను నెలకొల్పాలని కోరుతూ అమెరికా నూచించిన ప్రతిపాదనను సోవియట్ రష్యా ప్రతిఘటించింది. ఈ ప్రతిపాదన, అంతర్జాతీయశాంతి పదుటబడుటకు తోడ్పడకపోవడమేగాక, యూదులకుగాని అరబ్బులకుగాని సంతృప్తి నివ్వలేదని, అందువల తాను ప్రతిఘటిస్తున్నానని రష్యా వెల్లడించింది. స్వాధ్రయోజనాన్ని కాంక్షించి, నూనెగనులు, కీలకమైన సైనిక స్థావరాలు మున్నగువాటిని ఐక్యరాజ్యసమితి మందరకేసి, పాలస్తీనా విభజనను అమెరికా నిర్మూలించివేసింది" అని సోవియట్ ప్రతినిధి గ్రోమికో ఆరోపించాడు.

అమెరికా తీర్మానం

పాలస్తీనా అంతర్యుద్ధంలో నిమగ్నులై ఉన్న యూదు, అరబ్ ప్రజలు తమ పోరాటాన్ని వెంటనే విరమించవలసిందిగా భద్రతామండలి ఆదేశించాలని కోరుతూ అమెరికా ప్రతినిధి వారన్ ఆస్టిన్ నేటి రాత్రి భద్రతామండలికి ఒక తీర్మానాన్ని ప్రతిపాదించాడు

పోరాటవిరమణ సమాధానాన్ని కుదుర్చుకోవడం విషయంలో యూదులు, ఏజెన్సీ, అరబ్ అధిష్ఠానసంఘము, భద్రతా మండలికి, తమ తమ సాధకబాధకాలను, అభిప్రాయాలను, నివేదించుకోవడానికి తీర్మానంలో అవకాశం కల్పించబడింది.

పాలస్తీనాలో యికముందు యేరకమైన ప్రభుత్వాన్ని నెలకొల్పవలసినదీ పరిశీలించేందుకుగాను, ఐక్యరాజ్యసమితి ప్రత్యేక సమావేశాన్ని సమితి ప్రధాన కార్యదర్శిని భద్రతామండలి అర్థించాలని కోరుతూ మరియొక తీర్మానాన్ని గూడా అమెరికా ప్రతినిధి నేటిరాత్రి సమావేశంలో ప్రతిపాదించాడు.

ఆస్టిన్ ప్రసంగం

ముఖ్యంగా రెండు విషయాలను ఆధారంగా చేసికొని, యూదు అరబ్ పోరాట విరమణ జరగాలి. మొదటిది పాలస్తీనాలో దౌర్జన్యమూ, రక్తపాతమూ సమసిపోవడం ఆత్యంతావశ్యకము ఇకి కేవలము మానవకారుణ్యం భావంతో చూచినా అవశ్యకమని తేలుతుంది. అక్కడ అరాచకాన్ని మనం అరికట్టాలి. అంతర్జాతీయ శాంతిని కాపాడడం అవసరం. అందుచేత, యూదు అరబ్ పోరాట విరమణ తప్పనిసరి. రెండవది ఏ పక్షానికి హానికరంగా లేకుండా ఉండే, "పోరాట విరమణ" మరతులకు, యూదులు, అరబ్బులు అంగీకరించాలి రాజకీయ సైనికచర్యల నిలుపుదలగూడా, యీ మరతులలో ఉదహరించడి ఉండాలి. పోరాట విరమణ యేర్పాట్లకు సంబంధించి తమ తమ అభిప్రాయాలను యూదు ఏజెన్సీ, అరబ్ అధిష్ఠాన సంఘము, మండలికి నివేదించుకొనే అవకాశం తప్పకుండా ఉండాలని అమెరికా ప్రభుత్వం అభిప్రాయ పడుతున్నది అని వారన్ ఆస్టిన్ అన్నాడు.

సోవియట్ విమర్శ

పాలస్తీనాపై తాత్కాలిక ధర్మకర్తృత్వాన్ని నెలకొల్పాలని సూచించే అమెరి

(2 వ పేజీ చూడుడు)

మహాత్ముడు నిర్వచించిన గ్రామ నాగరికత

సేవాగ్రాం సభ తీర్మానం

బొంబాయి, మార్చి 30 "మహాత్మా గాంధీ నిజమైన స్వరాజ్యమనగా ఏ నిర్వచనమిచ్చాడో అనిర్వచనానుసారంగా మన కత్యంత ప్రియమైన యీ భారతదేశంలో "గ్రామ నాగరికత"ను వ్యాపింపజేయవలసిన బాధ్యతన్ను మనం స్వీకరించటం ఒకటే గాంధీజీకి సరియైన స్మృతిచిహ్నం అనిపించుకుంటుంది." అని అఖిలభారత గ్రామ పరిశ్రమ సంఘం వారు సేవాగ్రామ్ సమావేశంలో ఒక తీర్మానం చేశారు

"ఈసంఘం ద్వారా గాంధీజీ భారతదేశ గ్రామాలలోని అజ్ఞానాన్ని, దారిద్ర్యాన్ని, అనారోగ్యాన్ని నశింపజేసి భౌతికంగా ఆర్థికంగా గ్రామీణులను అభివృద్ధిచేయాలని కృషిచేశాడు ఆయన మరణానంతరం ఆబాధ్యత మనపైన పడింది. మనం ధైర్యసాహసాలతో ఆయన ప్రారంభించిన యీ కార్యక్రమాన్ని సాగిస్తూ, నిజమైన స్వరాజ్యమని చెప్పదగిన గ్రామ నాగరికతను వ్యాపింపజేయటానికి పూనుకోవాలి" అని ఆతీర్మానంలో వున్నది.

మార్షల్ పథకంలో స్పెయిన్‌కు స్థానం

అమెరికా శాసనసభ ప్రతిపాదన

వాషింగ్టన్, మార్చి 31 మార్షల్ పథకంలో స్పెయిన్‌ను కూడా చేర్చవలెనని యూరోపీయ ఆర్థిక సహాయపు బిల్లుపై ఆల్విన్ ఒకోనస్కి ప్రతిపాదించిన సవరణను, అమెరికా ప్రతినిధులసభ ఆమోదించింది సవరణకు అనుకూలంగా 149వోట్లు ప్రతికూలంగా 52 వోట్లు వచ్చినవి సెనేటుసభలో ఇటువంటి ప్రతిపాదన ఏదీ చేయబడలేదు చిట్టచివరకు రెండుసభలు కలిసి తయారుచేసే అంతిమ మసాయిదాలో ఈ సవరణ చేర్చబడక పోవచ్చును.

మిగతా యూరోపీయ దేశాలకు అయిష్టం అయినట్లయితే స్పెయిన్‌ను మార్షల్ పథకంలోంచి ఇప్పటికే మినహాయించడానికి అవకాశం ఉన్నదని విదేశ వ్యవహార సంఘ అధ్యక్షుడు జాన్‌వోరిస్ సభలో ప్రకటించాడు.

ప్రాంతో స్పెయిన్‌ను మార్షల్ పథకంలో చేర్చవలెనని ప్రతినిధుల సభచేసిన ప్రతిపాదన ప్రపంచానికంతటికీ దిగ్భ్రమ కలిగించడం మానవ కార్మికపక్ష నాయకుడు స్టాన్లే ఇసాక్సన్ అన్నాడు.

15 రోజుల్లో మాళవసమాఖ్య

ఇందూర్, మార్చి 30 "ఇందూర్, గ్వాలియర్, మధ్యఇండియాలోని మరి 21 సంస్థానాలు కలిసి మాళవసమాఖ్యగా ఏర్పడేవిషయం 15 రోజుల్లో తేలుతుంది అప్పుడు ఒక ప్రకటన జేస్తాను." అని ఇందూర్ ప్రధాన ప్రజాప్రధాని వి ఎన్ ఖోజే, ఈ వేళ ప్రకటించాడు.

ప్రపంచానికి భారతదేశ ఆధ్యాత్మిక నాయకత్వ ఆవశ్యకత

యుద్ధనివారణకు ఇదే మార్గమని రాజఘాట్ ప్రార్థనసభలో వినోబా భావే

న్యూఢిల్లీ, మార్చి 30 "భారతదేశము ప్రపంచమునకు ఆధ్యాత్మిక నాయకత్వము వహించి గాంధిమహాత్ముని ప్రేమ, అహింసా సందేశమును ప్రపంచమునందలి భయకలహాలను గొంపోయినయెడల ప్రపంచమును కబళింప నుంకించుచున్న తృతీయ మహాసంగ్రామము వారింపబడినదగును" అని నేటి అపరాహ్ణ సమయమున రాజఘాటులో జరిగిన ప్రత్యేక ప్రార్థనసభలో ఉపన్యసించుచు మహాత్ముని యాశయ్యర పహాచరుడు శ్రీ వినోబాభావేగారు చెప్పిరి.

ఈ సభకు ప్రధాని పండిత నెహ్రూ, శ్రీ శంకర్‌రావుదేవు, శ్రీ జి. వి. మావలంకర్ మున్నగు మహాశయులు విచ్చేసిరి గాంధిమహాత్ము కుమారుడు దేవదాస్ గాంధి, ప్యారీలాల్, డా॥ సుశీలా నాయర్, శ్రీ బ్రజకృష్ణ మున్నగువారు ప్రార్థనలు చేసిరి

ప్రపంచస్థితిప్పుడు పరస్పర వైషమ్యముతోను, అవిశ్వాసముతోను కుంభించి యున్నదని, మరియొక మహాసంగ్రామము తటస్థించునట్లు కనిపించుచున్నదని శ్రీ వినోబా భావేగారు చెప్పుచు యిట్లనిరి "యుద్ధము తటస్థించదని, ప్రపంచశాంతి భంగము కలుగదని ఆశించుచున్నాను. ఒక్క భారతదేశమాత్రమే ప్రపంచములో శాంతిభద్రతలను నెలకొల్పగలదని ప్రపంచప్రజలు ఆశలుపెట్టుకొనియుండుట చేత యావన్మంది ప్రజల దృష్టులు భారతదేశముపై కేంద్రీకరింపబడి యున్నవి. భారతదేశముయొక్క బలము సైనిక సంబంధమైనది ఆధ్యాత్మిక సంబంధమైనది భారతదేశము విశేషముతో స్వభావరించి, మహాత్ముని అహింసా సిద్ధాంతము నంగీకరించినయెడల ప్రపంచ విలయమునకు ఆయత్తమగుచున్న రాజ్యాల వారు చిత్తసంస్కారము పొందు అవకాశము మెండుగా నుండును. భారతదేశ సదుద్యమ ప్రభావము వారిలో కనబడును. ఒకవేళ భారతదేశము యుద్ధమును వారింపజాలనప్పటికి ప్రపంచమునందలి యితర భాగములను పీడించుచున్న దుష్టశక్తులనుండి భారతదేశము తన్నుదాను రక్షించుకొన గలదును. ఇతరదేశములలో భారతదేశమునకు ప్రతిష్ఠ యుండవలసిన యెడల భారతదేశములో సంపూర్ణమగు శాంతి ఆత్యవశ్యకరము. భౌతిక శక్తికిగాను యితరదేశములతో మనము పోటీచేయజాలము పోటీచేయగూడదు. మన ఆశయము ఆత్మశక్తి సంపాదన మనమందరము సఖ్యభావమున నున్నయెడల ఈ ఆధ్యాత్మికశక్తి పెంపొందును"

భారతదేశములో హిందూరాజ్య స్థాపన నోద్దేశ్యమును భావేగారు నిరసించి యిట్లనిరి "హిందూరాజ్య స్థాపనము హిందూమత రక్షణకు సాధన కాజాలదు. ఒకానొకమతమును బలప్రయోగముతో రక్షింపజాలదని, ఈ రెంటికి పొత్తు లేదని మహాత్ముడు తలచుచుండెను. హిందూమతము ఆయుధబలముతో నెన్నడు జీవించి వర్ధిల్లజాలదు ప్రజలను జ్ఞానజ్ఞాన సంపన్నులనుగా చేసినప్పుడే అది జీవించి వర్ధిల్లగలదు. ఏ కార్యసాధనమునందు గాంధిమహాత్ముడు తన జీవితమును అర్పణచేసెనో ఆకార్యమును మంగళకొనసాగించవలెను మనము చేయవలసిన దని ప్రజల కష్టములను తొలగించుట మాత్రము కాదు దేశవాతావరణమును మనము కల్మషరహితమైనదిగా చేయవలెను శత్రుత్వమును, ద్వేషమును ప్రజల హృదయములనుండి తొలగించవలెను"

(2-వ పేజీ చూడుడు)

పోస్టాఫీసులద్వారా అగ్గిపెట్టెలు అమ్మించే ఆలోచన

కేంద్రశాసనసభలో ఆర్థికమంత్రిప్రకటన: అధికవేతనబడ్జెట్‌కు ఆమోదం

న్యూఢిల్లీ, మార్చి 30: భారత శాసనసభ ఈ వేళ కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన బడ్జెటును, సెలక్టు కమిటీ చేసిన సవరణలతో ఆమోదించింది. బిల్లులోని వివిధాంశాలనూ శాసనసభ చర్చించింది. నిప్పు పెట్టెలను క్వయిలా బిళ్లలవలె పోస్టాఫీసుల్లో అమ్మించే విషయమై ఆలోచిస్తున్నామనీ, దానివల్ల ఎంతో మారుమూలగా వున్న గ్రామాల ప్రజలకు కూడా అవసులభంగా దొరికే అవకాశం వుంటుందనీ, ఆర్థికమంత్రి షణ్ముఖం చెట్టిగారు చర్చకు జవాబిస్తూ తెలియజేశారు.

మహమ్మద్ తహిర్ గారు పన్నుల విధానంలో మార్పులను సూచిస్తూ 2 సవరణలను ప్రవేశపెట్టారు కాని ఆర్థికమంత్రి పాయింట్ ఆఫ్ ఆర్డరు కింద, అనధికార సభ్యులెవ్వరూ గవర్నర్ జనరల్ అనుమతి లేనిదే పన్నుల విధానాన్ని సవరించే సూచనలేమీ ప్రతిపాదించ వీలులేదని అన్నాడు శాసనసభాధ్యక్షుడు మవ్‌లంకర్ ఈ అంశాన్ని అంగీకరించి, తహిర్‌గారి సవరణలను తోసిపుచ్చాడు.

చర్చ

దినమతి సంకేతాలను సవరించే ఒక క్లాజుపై తహిర్ గారు మాట్లాడుతూ, "దినమతి సంకేతాలవిధించే చందర్భంలో బ్రిటనుకు ప్రత్యేక తగ్గింపు సౌకర్యాలను ఇవ్వవలసిన ఆగత్యం ఇంకా ఎందుకు ఉండాలి?" అని ప్రశ్నించాడు. అనంతశయనంగారు మనకు ఆత్యవశ్యకమైన రుణం బ్రిటిష్ సామ్రాజ్యంపై దినమతిసంకేతాలు (సెట్లింగు చేసి మనకివ్వకుండ) తో లగించ వలసినదని అన్నారు. విదేశకంపెనీలు మన దేశంలో వ్యాపారంకనసి దోచుకొనిపోతున్న లాభాలపై సూపర్‌టాక్సు విధించటానికి ఆర్థిక మంత్రి చేసినసూచనలు పరిపోవనీ, దానివల్ల ఆ విదేశకంపెనీలు (డాలర్లు, స్టెర్లింగులలో స్వదేశానికి) ప్రతి ఏటా 9 కోట్ల రూపాయలను ఎగకొడుతున్నవనీ ఝుంజున్‌వాలా గారు అన్నారు. ఈ 9 కోట్ల రూపాయలనుకూడా వారి లాభాలు 50 శాతాన్ని అంచనా వేయటంవల్ల తేలినదనీ, వారి లాభాలు ఇంకా యెక్కువగా ఉంటవనీ ఆయన అన్నాడు 'ఇండియాలో అమ్ముకుండా సరాసరి బ్రిటనుకు తేయకూడదు ఎకమతిచేసే స్టెర్లింగ్ కంపెనీలకు రాబడి పన్నుచట్టం అన్వయిస్తుందా' అని ఉపేంద్రనాథ బర్మన్ అడిగాడు.

దానధర్మాలపై పన్ను తొలగింపు

దానధర్మాలకు వినియోగించిన ధనంమీద రాబడిపన్నులు తొలగించటంవల్ల, పన్నును తగ్గించుకొనటానికి ధర్మాలయెక్కువవుతవనీ, అది మన సంప్రదాయాలకు విరుద్ధమనీ, భిక్ష్వాధాదాస్ అన్నాడు. డా॥ పట్టాభి ఆయన వాదాన్ని సమర్థిస్తూ ఈ కి దివిధంగా మాట్లాడారు

"చేసిన పాపాలన్నిటినీ దానాలు కప్పిపుచ్చుతవని ఒక సామెత ఉన్నదిగదా! వీటిమీద పన్ను తొలగించినందున, ఆ సౌకర్యాన్ని చూల దుర్వినియోగం చేయబడుతుంది. కొన్నాళ్లుపోతే రాజకీయపక్షాలకు ఇచ్చే విరాళాలనికూడా దానధర్మాల కిందనే లెక్కకడతారు. బడ్జెట్ సవరణలు చేయటంలో మనం ప్రజాస్వామిక విధానాలను అనుసరించటం లేదు ప్రస్తుత విధానంవల్ల ఆర్థికమంత్రికి అంతులేని, నిరంకుశాధికారం ఏర్పడ్డది ఈ పద్ధతిని మనం వెంటనేమార్చి, బడ్జెట్‌ను తయారుచేయటంలో ఇంకా సులభంగానూ, ప్రజాస్వామ్య సిద్ధాంతాలకు అనుగుణంగానూ ఉండే విధానాన్ని ఏర్పరచవలసి వున్నది"

వాణిజ్యమండలికి హెచ్చరిక

అనంతశయనంగారు ఈ కింది విధంగా మాట్లాడారు - "లియాకతాలీఖాన్ తాత్కాలిక ప్రభుత్వంలో ఉన్నప్పుడు, తెలిసో, తెలియకనో ఆర్థికవ్యవస్థను పాడుచేశాడు ప్రస్తుత మంత్రి ఆయన చేసిన తప్పులను సరిచేస్తూ, కొంచం మితిమీరి సమాటవాస్తవమే కాని ఆయన కరిక్రమ

(2-వ పేజీ చూడుడు)

భారతరాజ్యాంగ పరిషత్తు

మే 18 న తిరిగి సమావేశారంభం

న్యూఢిల్లీ, మార్చి 30 కథాపిభారత రాజ్యాంగవ్యవస్థ మసాయిదాను చర్చించి ఆమోదించేనిమిత్తం, భారత రాజ్యాంగ పరిషత్తు సమావేశం, మే 18 వ తేదీ ఉదయం 11 గంటలకు ప్రారంభమౌతుంది" అని రాజ్యాంగపరిషత్తు కార్యాలయ ప్రకటన తెలుపుతున్నది.

పరమాణుశక్తి కంట్రోలు సంఘం

పని చాలించుకున్నది

లేక్‌సక్సెస్, మార్చి 30 పరమాణుశక్తి ఉత్పత్తిపై విధించవలసిన కంట్రోల్సును గురించి అంతర్జాతీయ ఒడంబడిక ఒకటి తయారుచేయ గలందులకై ఐక్యరాజ్యసమితి నియమించిన కంట్రోలుసంఘం నియమికకార్యాన్ని నిర్వహించలేక నేటితో పనిచాలించుకుంది. రష్యా అవలంబిస్తున్న మూర్ఖవైఖరివల్ల ఇక ఈ విషయమై చర్చలు సాగించి ప్రయోజనంలేదని కమిటీసభ్యులు అందరూ ఒకరితరువాత ఒకరు పునర్ఉచ్చరణచేశారు

బ్రిటన్, బెల్జియమ్, ఫ్రాన్సు, కెనడాల ఆమోదంతో, అమెరికా కంట్రోలు కమిటీని రద్దుచేయవలెనని ప్రతిపాదించింది. రష్యాప్రతినిధి చర్చలు నిరసించకూడదని పట్టుదలగా వాదించాడు కంట్రోలుకమిటీ సమావేశం చిట్టచివరకు గడువు నిర్ణయం లేకుండా వాయిదావేయబడింది.

పరమాణుశక్తి కంట్రోలుకు సంబంధించిన సాంకేతిక విషయములను పరిశీలించడానికి లోగడ ప్రత్యేకంగా ఒక కార్యవర్గంకూడా నియమించబడింది. ఈ కమిటీ ఏడాదినుంచిగూడా ప్రధాని తో పాటికి తీవ్రమైన అభిప్రాయ భేదాలున్నాయని తెలిసియేయున్నది.

వెనుక యీయన దగ్గరనుండిన హోమీ పోర్టు ఫోలియోను ప్రధాని తీసుకొని తిరిగి యిచ్చిన సంగతి పాఠకులకు తెలిసియే యున్నది. డా॥ సుబ్బరాయన్ రాజీనామా నిచ్చే సమయంలో శాసనసభా నాయకత్వం శ్రీ పెరక్రాబుగారికి యిస్తారని కూడా వదంతులు వినవస్తున్నాయి.

కాశ్మీరుసమస్యపై భద్రతామండలిలో ప్రతిష్టంభన

కొత్త అధ్యక్షుని దృక్పథ సూచన

లేక్‌సక్సెస్, మార్చి 30: కాశ్మీర్ సమస్యపై భద్రతామండలిలో దాదాపు ప్రతిష్టంభనయేర్పడినట్లే. వివిధ ప్రతినిధివర్గాల మధ్య తెరవెనుక సాగుతున్న సంభాషణలు గూడా ప్రయోజన శూన్యంగా పరిణమించినట్లే. ఇండియా, పాకిస్థాన్ ప్రతినిధులు యింకా తమతమ ప్రభుత్వ ఆదేశాలకోసం నిరీక్షిస్తున్నారు. ఈ పరిస్థితిలో కాశ్మీరు సమస్యపై ఏప్రిల్ 5 వ తేదీన భద్రతామండలి చర్చను ఉపక్రమించడం బహుశః సంభవం గాకపోవచ్చు.

ఇండియా, పాకిస్థాన్, కెనడా, బెల్జియం, బ్రిటన్, చైనా ప్రతినిధుల మధ్య, మొన్న సోమవారంనాడు వ్యక్తిగత సమాలోచనలు జరిగాయి. కాని, యీ సమాలోచనలు యేమాత్రమూ ప్రయోజనకరంగా పరిణమించలేదని, ఉభయ ప్రతినిధి వర్గాలకు వారి వారి ప్రభుత్వాలనుండి ఆదేశాలు వచ్చే యీలోగా, సమాలోచనలు సాగించడానికి యేర్పాటు జరుగలేదని తెలుస్తున్నది

కాని ఒక్కవిషయం మాత్రం కొంత ప్రధానంగా కన్పిస్తున్నది. ఏప్రిల్ 1-వ తేదీన కొలంబియా ప్రతినిధి, ఆల్ఫనోలో పెజ, డా. టియన్‌ట్సీయాంగ్ (చైనా ప్రతినిధి) స్థానే భద్రతామండలి అధ్యక్షుడవుతాడు. కాశ్మీర్ వివాదంపై ఇండియా పాకిస్థాన్ ప్రతినిధులమధ్య తెరవెనుక సమాలోచనలను అధ్యక్షుడు నిర్వహించడం, అటుపైన అధ్యక్షుడు తీర్మానాన్ని భద్రతామండలికి ప్రతిపాదించడం యీ వ్యవహారమే యుగళముందు గూడా సాగేపక్షంలో భద్రతామండలి చర్చ ధోరణిలో మార్పు రాగలదని అభిజ్ఞులు అనుకొంటున్నారు.

కాశ్మీర్ వివాదానికి పరిష్కారమార్గాన్ని సూచిస్తూ డాక్టర్ ఆల్ఫనోలోపెజ (లేక్ సుక్సెస్ మండలి అధ్యక్షుడు కానున్న వ్యక్తి) ఫిబ్రవరి 11 వ తేదీన ఒక తీర్మానాన్ని మండలికి ప్రతిపాదించాడు ఈ తీర్మానంలోని ముఖ్యాంశాలు.

(1) ఐదుగురు ప్రతినిధులతో ఒక సంఘాన్ని యేర్పాటుచేయాలి. ఇందులో ఒక ప్రతినిధిని ఇండియా మరి యొక ప్రతినిధిని పాకిస్థాన్ యెంచుకోవాలి మిగతా ముగ్గురినిభద్రతామండలి నియమించాలి.

(2) కాశ్మీర్‌పై కాదికి వెడతిన కొండజాతి మూకలను తరిమివేయడం ఉపసంహరించడానికి పాకిస్థాన్ కార్యకర్తలు ప్రయత్నించాలని మండలి ఆదేశించాలి.

(3) ప్లెబిసైట్ జరిగేటంతవరకూ, కాశ్మీర్ శాంతిభద్రతలను పర్యవేక్షించడానికి ఇండియన్, పాకిస్థాన్ సైన్యాలు పరస్పరం సహకరించి పనిచేయాలి.

(4) పైన సూచించిన సంఘ సలహా ప్రకారం, వివిధ వర్గాల ప్రజలకు తగినంత ప్రాతినిధ్యం లభించే విధంగా అబ్దుల్లా ప్రభుత్వాన్ని పునర్నిర్మించాలి

(5) కాశ్మీర్‌నుంచి వెళ్లిన కాందిశీకులంతా సురక్షితంగా తిరిగివచ్చేటానికి యేర్పాటుచేయాలి

(6) భద్రతామండలి సంఘసలహాపైన, పర్యవేక్షణకింద కాశ్మీర్‌లో ప్లెబిసైట్ జరగాలి.

కొలంబియా ప్రతినిధి మొదట సూచించిన యీ తీర్మానాన్ని భారత ప్రతినిధి వర్ధ నాయకుడు గోపాలస్వామి అయ్యంగారు ప్రతిఘటించిరి

డా॥ సుబ్బరాయన్ రాజీనామా?

మదరాసు, మార్చి 31 మదరాసుప్రభుత్వ హోముశాఖామంత్రి డా॥ పి. సుబ్బరాయన్‌గారు నాయకత్వ ఎన్నికసందర్భంలోను అంతకుపూర్వము జరిగిన కొన్ని సంగతుల కర్థకపాతంగా ప్రధాని శ్రీ ఓమందూరు రామస్వామిరెడ్డియార్‌గారిని మొన్న దర్శించి తాము రాజీనామా నిచ్చెదమని తెలిపినట్లు తెలియుచున్నది. దానిపై శ్రీ రామస్వామిరెడ్డిగారు గతమునుగూర్చి తప్పులోపద్దని ప్రశాంతముగా తమ శాలను చూచుకొనుచుండవలెనని తమ నిర్ణయమును పునర్విమర్శ చేసుకొనవలసిందని చెప్పినట్లు తెలియుచున్నది

శ్రీ వైద్యనాథయ్యరుగారి ప్రకటన ప్రకారం డా॥ సుబ్బరాయన్‌గారు కొందరు ఆప్తులతో చెప్పిన ప్రకారము నాయకుని ఎన్నికానంతరం రాజీనామా నిచ్చెదమని కూడా చెప్పినట్లు వదంతులు వినబడుచున్నవి ప్రధానిగారే గాక కొందరు యితర సహచరులు పదవీమంత్రులు కూడా డా॥ సుబ్బరాయన్‌గారిని వారి నిర్ణయమును పునర్విమర్శించవలెనని. నేడు పత్రికలవారు చూడగా ఈ విషయంలో తాము లేవు పత్రికలకు ఏదో ఒకటి చెప్పగలనని తెలిపిరి. ప్రస్తుత మంత్రివర్గంలో వారికిగల సుఖసుఖాలు, గ్యాంబ్లుకుపోదని ఏడాదినుంచికూడా ప్రధానితో వారికి తీవ్రమైన అభిప్రాయ భేదాలున్నాయని తెలిసియేయున్నది.

వెనుక యీయన దగ్గరనుండిన హోము పోర్టు ఫోలియోను ప్రధాని తీసుకొని తిరిగి యిచ్చిన సంగతి పాఠకులకు తెలిసియే యున్నది. డా॥ సుబ్బరాయన్ రాజీనామా నిచ్చే సమయంలో శాసనసభా నాయకత్వం శ్రీ పెరక్రాబుగారికి యిస్తారని కూడా వదంతులు వినవస్తున్నాయి.

ట్రూమన్ ప్రపంచ సంచారము

వాషింగ్‌టన్, మార్చి 30 అమెరికన్ విదేశవిధానమునుగురించి ఆయాదేశముల అభిప్రాయము సేరుసుటకుగాను అధ్యక్షుడు ట్రూమన్ ప్రపంచ సంచారమునకు బయలుదేరనున్నాడని ఆయన పన్నిహితవర్గం అనుకొనుచున్నారు. ఆయనమాత్రం ఈ మాట అనలేదు. వచ్చేనెలలో గ్రీసు టర్కీలకు రావచ్చునని టర్కీ పత్రిక ఒకటి వ్రాసినది.

"గాంధీ విధానం అనుసరించవలెను"

వాషింగ్‌టన్, మార్చి 29 నిన్న న్యూయార్కులో 18 మంది స్త్రీలు, పురుషులు, "గాంధి విధానము కాకలేక యుద్ధము కాదు" అని తేలుపు, కట్టెలను తమ టోపీలమీద ధరించి తిరిగిరి.

డా॥ ఖాన్‌సాహెబ్

పెషావర్, మార్చి 26 (ప్రస్తుతము పరిహద్దురాష్ట్ర) గవర్నరుగా నున్న సర్ జార్జి కన్నింగుహామ్‌గారు వచ్చేమాసములో తమ పదవిని విరమించవచ్చును. ఆ స్థానమునకు నియమింపబడుదురన్న పారి పేర్లలో మాజీప్రధాని డా॥ఖాన్‌సాహెబ్ పేరుకూడ వినవచ్చుచున్నదని కలకత్తా స్టేట్సుమన్ పత్రికవారి వ్రాసెను.

ప్రకటన

శేటినుండి దిగువవిలాసమునందు మేము పనిచేయుచుందు మని తెలుపసంతసించుచున్నాము.

మదరాసు - మౌంట్ రోడ్

పురుషోత్తం బిల్డింగ్సు

నందలి క్రింది అంతస్తు

మా సీటి బుకింగు ఆఫీసు ఇచటనేయుండును మాక్రొత్త టెలిఫోన్ నెంబరు

84490

STAR LINE

ఇండియన్ ఓవర్‌సీస్ ఎయిర్ లైన్సు లిమిటెట్,

మదరాసు

29-3-48

సురేజ్‌మల్సు

1894 నుండి నమ్మకమైన రత్నాలు

313 నేతాజి రోడ్, మద్రాసు

గంటల పంచాంగం

సర్వజిత్ సం॥ ఫాల్గున బ॥ అష్టమి
1948 సం॥ ఏప్రిల్ 1 గురువారం
సూ॥ అష్టమి తె 4-55 పూసా 24-0 శక్లం
క 4-17 ల 6-8 వ
బ॥ నవమి ఏప్రిల్ 2 శుక్రవారం
సూ॥ నవమి 24-0 పూసా ప 8-14 శక్లం
పా 5-11 ల 6-59 వ.

ఆంధ్రపత్రిక
సర్వజిత్ సం॥ ఫాల్గున బ॥ అష్టమి
గురువారము

హైదరాబాద్

"భారతప్రభుత్వము నిజాము ప్రభుత్వముతో ఉత్తరప్రత్యుత్తరములు జరుపుచున్నది. ఒకటిరెండు వారములలో నిజాము వైఖరి స్పష్టము కాగలదు మొదట ఈ నెలాఖరుకే సంప్రతింపులు ప్రారంభము కావలసియున్నది. ఉత్తర ప్రత్యుత్తరములవల్ల నిజాంవైఖరి స్పష్టముకాగానే సంప్రతింపులు తిరిగి ప్రారంభము కాగలవు" అని గత శనివారము సంస్థాన శాఖాకార్యదర్శిని పి మినకోగారు పత్రికా ప్రతినిధుల సమావేశము నందు తెలిపిరి భారతప్రభుత్వము తమ ఏజంటు జనరల్ ద్వారా అతి ప్రాముఖ్యమైన సందేశము ను అందచేసిరని వార్తవచ్చినది దాని వివరములు అధికారరీత్యా తెలియనప్పటికీ అది ఇంచుమించుగ భారతప్రభుత్వ కడపటి హెచ్చరిక భావింపబడుచున్నది. నైజాం ప్రభుత్వము యథాతథపు ఒడంబడికకు విరుద్ధముగ అనేకసందర్భములందు వ్యవహరించినదని, అతిక్రమణలను సవరించుకొనుటే గాక, ఇత్తేహాదుల్ ముస్లిమీను వలంటీరు దళములను వెంటనే రద్దు చేయవలసినదిగ భారత్రప్రభుత్వము కోరినట్లుగ తెలియుచున్నది. సమాధానము నకు నైజాం ప్రభుత్వము వ్యవధికోరినది వి. పి. మినకోగారు చెప్పిన ఉత్తర ప్రత్యుత్తరములు ఇవేనను టకు సందేహములేదు. సరిహద్దు ప్రాంత చర్యలను తక్షణం అరికట్టి ఇత్తేహాదులు వలంటీర్లనునిషేధించి రద్దు చేయనియెడల భారతప్రభుత్వము, సరిహద్దులకు తన సేనను పంపిన ఆశ్చర్యపడ నవసరము లేదని మాఢిల్లీ విలేఖరి వ్రాసెను. నైజాము ప్రధాని రాజ్యాంగ సలహాదారుడు సర్ వాల్టర్ మాంక్టను భారత ఏజంటు జనరలు కె ఎమ్ మున్షీ గారితో దీర్ఘ సంభాషణలు జరిపినట్లు వార్తలు వచ్చినవి.

దీనినిబట్టి హైదరాబాదు సమస్యను అఖరు పరిష్కారమొనర్చుటకు భారతప్రభుత్వము కృతనిశ్చయమునకు వచ్చినట్లు ఊహించవచ్చును భారత యూనియన్‌లో చేరుటకు యథాతథపు ఒడంబడిక ఒకసంవత్సరముగడువు మాత్రమునిచ్చవలసియున్నది అది నైజాము, యూనియన్‌లో చేరుటకు దారితీయునని భారతప్రభుత్వముఆశించినది కాని నైజాము ప్రభుత్వము ఆదినుండి దానికి భిన్నముగ వ్యవహరించుచువచ్చినది. నిజమునకు యథాతథపుఒడంబడిక "పుట్టక మునుపే గతించినది" అని చెప్పవచ్చును ఇపుడు భారతప్రభుత్వ కడపటి సందేశము ననుసరించి నైజాము ప్రభుత్వము ఏ వైఖరిని అవలంబించునో చూడవలసి యున్నది. హైదరాబాద్ విషయమున తాము కొంత వరకు, గట్టిగ వ్యవహరించని మాట నిజమేనని సర్దార్ పటేలు అంగీకరించెను. దానికి కారణములు అనేకమున్నవి. హైదరాబాదునకు ముస్లిము అధిపతిగ నుండుటేగాక, విలీనమైన సంస్థానములకు మించిన ప్రత్యేక ప్రతిపత్తి యున్నది అంతేకాక, సంస్థాన శాఖామంత్రి చిన్న సంస్థానముల కలయికయందు నిమగ్నులై యుండుట, కాశ్మీర్ సమస్య కొంతవరకు కారణమై యుండవచ్చును చిన్న సంస్థానములకలయిక కార్యక్రమము దాదాపు పూర్తి అయినదనవచ్చును అందువల్ల సంస్థానశాఖా మంత్రివర్గము ఇక తమ దృష్టినంతను హైదరాబాద్‌పైని కేంద్రీకరించవచ్చును

భారతప్రభుత్వ కడపటి సందేశమునకు హైదరాబాద్ ఇచ్చు సమాధానమునుబట్టి ఫలితము తేలగలదు. "భారతయూనియన్ హైదరాబాదును ప్రతికక్షిగ భావించుటకు కారణం కనుపడదు. హైదరాబాదు స్నేహమును కోరుచున్నది పరస్పర ప్రయోజనమైన, స్వతంత్రస్నేహబద్ధమైన సంబంధములనె హైదరాబాదు కోరుచున్నది" అని ప్రధాని లాయకాలీగారు హైదరాబాదు మునిసిపాలిటీ తనకిచ్చిన సన్మాన పత్రమునకు సమాధానమిచ్చుచూ చెప్పెను. కాని ఈ సద్భావమునకు నిదర్శనముగ వ్యవహరించుట మాత్రము జరుగలేదు. యథాతథపు ఒడంబడిక ముఖ్య అంశములను భగ్న పరచుట మాట అటుంచి అసలు కనీసము సరిహద్దు సంఘటనలను కూడ నివారించకపోవుట వారి అంతర్యమును శంకింపవలసి వచ్చుచున్నది ఈ సంఘటనలకు కారణమైన ఇత్తేహాదుల్ ముస్లిమీను వలంటీర్లను నిషేధించక, వారి దుశ్చర్యలను సహించి యూరకుండుట, కాశ్మీర్‌పై దండయాత్ర చేసిన కొండజాతి దుండగులయెడ పాకిస్థాన్ ప్రదర్శించిన వైఖరిని స్ఫురింపక మానదు. అయితే పాకిస్థాను కొండజాతి దుండగీడుల మీద తనకు అధికారము లేనట్లుఇత్తేహాదుల్‌నుగురించి నైజాం ప్రభుత్వము చెప్పుటకు వీలులేదు కదా? సరిహద్దు సంఘటనలు ఇదేవిధముగ జరుగుచుండిన భారతప్రభుత్వము సరిహద్దులకు సైన్యమును పంపక అనివార్యము కావచ్చును అప్పటికికూడ నంతటనలు నిలువకపోయిన భారత సేనలు సరిహద్దును దాటకతప్పక అపుడు తాముకూడ ఎక్కువ రాజ్యసమితికి విజ్ఞప్తిచేసి తతంగము జరుపవచ్చునని ఆశించిరేమో. లేనియెడల ప్రస్తుతవైఖరికి కారణమగుపడక అర్థికముగగాని, సైనికముగగాని భారతప్రభుత్వములో సంఘర్షణకు దిగ సాహసింపజాలకు

లాయకాలీగారిఉపన్యాసమును బట్టి యూనియన్‌లో చేరకపోవుట స్నేహ ఒప్పందమును చేపికొనదలచినట్లు వ్యక్తమగుచున్నది బాధ్యతాయుత ప్రభుత్వముతో అరులజరిపిన యూనియన్‌లో చేరకపోయినా అంగీకారమే అని పెనుక భారతప్రభుత్వము చెప్పనది కాని అందుకుకూడ ఒప్పుకొనలేదు ముందుకూడ పూర్వవైఖరినే అవలంబించిన భారత ప్రభుత్వముతో స్నేహపంబంధము లమునని సాధ్యపడవు అని సాధ్యపడనియెడల హైదరాబాదుకు శాంతియనునది లభ్యము కాదు సర్దారు పటేలు చెప్పినట్లు భారతదేశమునకు హైదరాబాదు ఉదరమువంటిది కాబట్టి భారతదేశ అంతర్భాగముగనే నిలబడగలదు

ప్రజలతో ప్రభుత్వోద్యోగుల సహకారము

ఇండియా ఆహారమంత్రి హెచ్చరిక

న్యూఢిల్లీ, మార్చి 30 'వివిధప్రభుత్వ శాఖలలోని వారందరు ప్రజలు తామ ఏకమని భావించినతప్ప మన భారతదేశమును బలియమైనదిగా చేయుట, మనదేశమును ఉన్నతస్థితికి తీసికొనివచ్చుట అసాధ్యము' అని నిన్న యిచ్చట జరిగిన భారత వ్యవసాయ పరిశోధనసంఘ వార్షిక కట్టప్రదాన మహోత్సవములో ఉపన్యసించుచు ఇండియా ప్రభుత్వ ఆహార, వ్యవసాయశాఖ మంత్రి శ్రీ జయరాందాస్ దౌలత్ రామ్‌గారు చెప్పిరి లెక్కలు సేరిచు విధానమును సేర్పుటకు సంఘము వారొక శిక్షణశిబిరమును, ఆశిక్షణ పూర్తియైన తరువాత పరీక్షలు జరిపిరి. ఈ పరీక్షలో ఉత్తీర్ణులైనవారికి యోగ్యతాపత్రములు నొసంగుటకు ఈ పట్టప్రదానసభ జరిగెను

విదేశములలో ఉద్యోగములకు, ఉపసంఘ సభ్యత్వములకు ప్రాకులాడుటను ఆయన నిరసించి ఈశేషములో చేయవలసినవని పుష్కలముగా నున్నదనిరి. ప్రజల సాంఘికాభివృద్ధికి యిటివరలో మనము చేసిన సేవనుబట్టి విచారించిన యెడల ఇప్పుడు, యికముందు మనము అంతకంటె యెక్కువ ఘనకార్యములు చేయగలమనిరి. మనము గత కాలములో చేసినదానికి గర్వించినను ప్రస్తుత స్థితి సంతృప్తులమై యుండరాదని చెప్పిరి. లెక్కలను సేకరించు విద్య నేర్చినవారు నిరంతరముగా తమ జ్ఞానమును వృద్ధిచేసికొను చుండవలెననిరి. 'ఘోరశాస్త్రజ్ఞులు కావచ్చును, ప్రభుత్వోద్యోగులు కావచ్చును దేశప్రజలు మీ సేవను, సహాయమును ఆశించుచున్నారను విషయమును మాత్రము యెన్నడును మరవకుడు' అని శ్రీ జయరామ్‌దాస్ దౌలత్ రామ్‌గారు చెప్పిరి.

వ్యవసాయ పరిశోధన సంఘాధ్యక్షుడు డా॥ జాకార్ హుసేన్‌గారు ప్రసంగించుచు భారతదేశములో భూములు ఘనసాయములు తుదింపుకై జరుగుచున్న సమాలోచనలు ప్రోత్సాహకరముగా నున్నవని, సర్వజనాదరణీయముగా నున్నవని చెప్పిరి ఈ సర్వేలు ఇండియాప్రభుత్వ స్టాటిస్టికల్ అడ్వయిజరు మార్గదర్శకత్వమున జరుగుచున్నవని ఆయన చెప్పుచు, లెక్కలు సేకరించువారి శిక్షణము సాధ్యమైనంతి ఉన్నత ప్రమాణములో నుండుటకు సంఘము ప్రయత్నించుచున్నదనిరి. అ. ప్రె

పశ్చిమ బెంగాలులో కమ్యూనిస్టుల అరెస్టు

రాష్ట్ర హోంమంత్రి రాయ్ హెచ్చరిక

కలకత్తా, మార్చి 30 పశ్చిమ బెంగాలులో కమ్యూనిస్టుపార్టిని నిషేధించిన తరువాత ఇప్పటివరకూ 155 మందిని అరెస్టుచేసి నిర్బంధించారు కమ్యూనిస్టు పార్టీ చట్టబద్ధంగా, శాంతియుతంగా తన ఉద్యమం సాగించేపక్షంలో నిషేధతొలగించటానికి, నిర్బంధితులను విడిచిపెట్టడానికి అభ్యంతరంలేదని పశ్చిమ బెంగాల్ హోమ్‌మంత్రి కిరణశంకరరాయ్ నేడు రాష్ట్రశాసనసభలో ప్రకటించాడు

జేలులో అరాజకకలగజేసి దౌర్జన్యకాండలద్వారా ప్రభుత్వమును పతనమగుచున్నదని కమ్యూనిస్టులు యత్నిస్తున్నారనీ, పల్లెప్రాంతాలలో వారు తమ శాఖలను స్థాపించి ప్రజలను తిరగబడమని రెచ్చగొడుతున్నారనీ, ఆఖరికి ధాన్యసేకరణకొరకు ప్రభుత్వోద్యోగులుచేసే ప్రయత్నాలనుకూడా అడ్డుకగులుచున్నారనీ కిరణశంకరరాయ్ అన్నాడు

"ఇటువంటి ఉద్యమాన్ని అరికట్టకపోతే ప్రభుత్వం ప్రభుత్వంకాదు మాకు ప్రతిపక్షులుగా ప్రవర్తిస్తున్నారని కమ్యూనిస్టులపై మాకు ద్వేషంలేదు. మేము కోరేదల్లా ప్రజాస్వామిక పద్ధతుల ననుసరించి శాంతియుతంగా పనిచెయ్యమనే" అని కూడా హోమ్‌మంత్రి ప్రకటించాడు.

రాజాజీ పూరీ యాత్ర

కలకత్తా, మార్చి 31 పశ్చిమ బెంగాలు గవర్నరు సి రాజగోపాలాచారిగారు ఏప్రిల్ 6-వ తేదీన పూరికివస్తి రెండు రోజులపాటు ఉండి, 9-వ తేదీన తిరిగి కలకత్తా వెళుతారు.

కలత్ సంస్థానము

అధినివేశ శాసనసభలో ప్రధాని నెహ్రూ వివరణ

న్యూఢిల్లీ, మార్చి 30 భారత యూనియన్‌లో చేరటానికి అనుమతి యివ్వవలసినదని కలత్ సంస్థానం భారత ప్రభుత్వాన్ని రెండు నెలలక్రింపట అడిగిందని మార్చి 27 వ తేదీన ఆలిండియా రేడియోలో ప్రజటింపబడిన ప్రకటన పొరపాటువలన జరిగిందనీ, కలత్ సంస్థానాధీశుడు ఈ విషయమై భారత ప్రభుత్వాన్ని ఎప్పుడూ అడగలేదనీ, ప్రధాని నెహ్రూ నేడు కేంద్రశాసనసభలో బాలకృష్ణ శర్మగారి ప్రశ్నకు జవాబుగా ప్రకటించాడు.

"కలత్ భూభాగంలో విమాన స్థావరాలను ఏర్పరచుకోవాలన్న ఉద్దేశ్యంతో భారతప్రభుత్వం కలత్ ప్రభుత్వానికి కొంత డబ్బిచ్చినదని చెలువడ్డ ప్రకటన కూడ నిరాధారము. నాగోళికదృష్ట్యా భారత యూనియన్‌కూ కలత్‌కూ సంబంధమే లేదు.

అసలు సంగతి యిది. ఆగస్టు 15 తరువాత పాకిస్థాన్ ప్రభుత్వం కలత్ సంస్థానానికి తన్కీనవానికివలెనాక సర్వస్వతంత్ర స్థాయి నిచ్చినట్లు ఆ మాటిం చిం ది భారతప్రభుత్వంకూడా ఆమోదించవలసిందని కలత్ అధిపతి మనల నడిగాడు. దీనికి మనమేమీ జవాబివ్వలేదు తరువాత కొంతకాలానికి ఢిల్లీలో తమ వ్యాపార ప్రతినిధులను నియమించుకో నివ్వవలసిందని కలత్ మనల నడిగింది దీనికి మనం జవాబు యివ్వలేదు తరువాత మనకూ కలత్‌కూ ఉత్తరప్రత్యుత్తరాలే జరగలేదు."

పోస్టాఫీసుల ద్వారా అగ్గిపెట్టెల అమ్మకం

(1 వ పేజీ తరువాయి)

ల అభివృద్ధికొరకే అని చెప్తున్నాడు.

పన్నుల విధానాన్ని విమర్శించటంలో భారతవాణిజ్యమండలి చాలవరకు మితిమీరిపోతున్నది వారి వైఖరిని చూస్తే దిండం దళగుణంభవేత్' అనే సూత్రాన్ని ప్రయోగించవలసివచ్చేట్లుకనిపిస్తున్నది పారిశ్రామికులను ప్రోత్సహించటానికి ఆర్థికమంత్రి ఎంతో కృషిచేస్తున్నాడు వారు తగినట్లు నడుచుకొనకపోతే, ఆయన తప్పకుండా తన వైఖరిని మార్చుకుని సోషలిస్టు దృక్పథాన్ని అనుసరిస్తాడు

బి దాస్, పరిశ్రమలకు, బ్యాంకింగ్ సంస్థలకు, జాతీయం చేసే విధానాన్ని తీవ్రంగా విమర్శిస్తూసోషలిజానికి కమ్యూనిజానికి భేదంలేదన్నాడు కమ్యూనిస్టు ప్రభుత్వంపట్ల విముఖత కల ప్రచారం చేస్తున్నారు సోషలిస్టులు ఏం చేస్తారో ఇంకా తెలియదని ఆయన విమర్శించాడు నిష్పాక్షపెట్టెలను ప్రజలకు పక్షమైన ధరలకు అందచేసే విషయమై ఒక పథకరణ ప్రతిపాదించబడినది

ఆర్థికమంత్రి జవాబు

ఆర్థికమంత్రి చర్చకు ఈ కింది సమాధానం ఇచ్చాడు

"దినుసుమతి సుంకాలవిషయమై ఇండియా బ్రిటన్లు ప్రత్యేక ఒడంబడిక చేసుకున్నవి కనుక బ్రిటనుకు తప్పనిసరిగా ప్రత్యేక సౌకర్యాలను ఇవ్వాలి. ఆ ఒడంబడికను మార్పు చేయవలసిన సమయం వచ్చినదని నేను అంగీకరిస్తాను. యంత్రసామగ్రులపై దిగుమతి సుంకాలను తొలగించే విషయం జాగ్రత్తగా ఆలోచించవలసివున్నది కాని యంత్రసామగ్రి కొనుగోలుకు వినియోగించబడే ధనంమీద 100 కి 20 వంతులకు ప్రభుత్వం లాగడమన్నను రద్దుచేసింది. కాబట్టి 100 కి 10 వంతుల సుంకాన్ని విధించినా ఆటే ఇబ్బందిలేదు నూనెగింజలు, నూనెలు పెందలైనవాటిని ప్రవంచం లోకల్లా మనమే యెక్కువ ఎగుమతి చేస్తున్నాము మనం ఆహారపదార్థాలను చెల్లిస్తున్న విపరీత ధరలనుచూస్తే, మనం వీటికి మంచి ధరలు రాబట్టటం అవసరం దీనం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకొనటం మంచిది

నిష్పాక్షపెట్టెలు

కృష్ణా మాత్రలను అమ్ముతున్నట్లే నిష్పాక్షపెట్టెలనుకూడా పోస్టాఫీసుల్లో అమ్మించటానికి వీలు ఉన్నదేమో, ఈ ఏడు విచారిస్తాము. దీనివలన మారుమూల గ్రామ ప్రజలకుకూడా, అతి పరైనధరలకు సులభంగా దొరకటానికి వీలవుతుంది అదీ కాక ప్రస్తుతం 40, 50, 60, 80 పుల్లలలో రకరకాల నిష్పాక్షపెట్టెలు వున్నవి వాటన్నిటినీ ఒకేరకంగా తయారుచేయమని నిర్ణయించిపోతున్నాము వీలయితే 50 పుల్లల పెట్టెను అర్థణాకు, లేకపోతే 60 పుల్లల పెట్టెను ముక్కాణికీ అమ్మించటానికి ప్రయత్నం చేస్తున్నాము.

విదేశీ కంపెనీలపై కన్నులు విప్పించాలన్నదాంట్లో మనకు భేదాభిప్రాయాలు లేవు, కాని వన్నులు వసూలుకాకపోవటం దుర్భరం కావటంవల్ల, చూసీ చూడనట్లు పోవాలి.

ప్రస్తుతం రాబడిపన్ను ఎక్కువగానే వున్నది ఈ పరిస్థితుల్లో కనీసం దానాల కింద వినియోగించే ధనమైన పన్నులు లగించటం ఉచితంగా ఉంటుంది. అయితే ఈ సౌకర్యం దుర్వినియోగపడకుండా ప్రభుత్వం తగిన జాగ్రత్త తీసుకుంటుంది కేంద్రప్రభుత్వం ఆమోదించిన సంస్థకు మాత్రమే ఈ దానాలను ఇవ్వాలి ఆసంస్థల లెక్కలు, నిర్వహణ సరిగా వుండాలి అని విద్యాప్రచారానికీ, ప్రజారోగ్యానికీ ఉపయోగపడేవిగా వుండాలి. బీదలకు సాయంచేసే సంస్థలకుకూడ ఇవ్వకచ్చును ఇటువంటి సంస్థల పట్టికను పంపమని రాష్ట్ర ప్రభుత్వాలకు ఉత్తరువులు పంపాము"

ఆధినివేశన శాసనసభ ఏ విధమైన ప్రతిఘటన లేకుండాబడ్జెటును ఆమోదించింది. సభ తిరిగి రేపు సమావేశమవుతుంది.

తూర్పు జర్మనీలో అమెరికన్ గూఢచార్లు

మాస్కో రేడియో ఆరోపణ

లండన్, మార్చి 30 సోవియట్ రహస్యాలను కనిపెట్టడానికి మాజీ జర్మన్ సైనికాధికారులను కొందరిని గూఢచారులుగా అమెరికా నియమించిందని మస్కో రేడియో ఇవాళ ఆరోపించింది. సోవియెట్ ఆక్రమిత జర్మన్ ప్రదేశాలలో తిరుగుతున్న యీ గూఢచారుల నాయకుణ్ణి తాను పట్టుకొన్నామనీ, అతడు తన తప్పిదాన్ని వప్పుకొన్నాడనీ, అతడు మాజీ జర్మన్ కమాండరైన కల్నల్ గెర్హార్డు పింగార్టు అనే అతడనీ మాస్కో రేడియో ప్రకటించింది.

మే 15 తర్వాత పాలస్తీనాలో బ్రిటిష్ ఉద్యోగి సర్ డా

లండన్, మార్చి 30 పాలస్తీనాలో మే 15 వ తేదీతో బ్రిటిషు అధికారం ఉపసంహరించుకోబడిన తరువాత సర్ హర్బర్ట్ డాడో పాలస్తీనాలో బ్రిటిషు ప్రతినిధిగా వ్యవహరిస్తాడని బ్రిటిషు విదేశాంగ కార్యాలయ సభ్యుడొకడన్నాడు. బ్రిటిష్‌వారు మే 15 తరువాత ఒకక్షణంకూడా పాలస్తీనాలో నిలువరట సర్ హర్బర్ట్ డాడో కాయబారిగా వుంటాడో మంత్రివర్గాలో వుంటాడో స్పష్టతానికి తెలియదట

సర్ హర్బర్ట్ ఒకప్పుడు ఇండియాలో ఐ. సి యస్ ఉద్యోగిగానూ, సింధు గవర్నరుగానూ పనిచేశాడు.

పాలస్తీనా సమస్య

(1-వ పేజీ తరువాయి)

కన్ ప్రతిపాదనను, రష్యా ప్రతిఘటించింది. ఈ ప్రతిపాదన అంతర్జాతీయ శాంతి చెడకుండా ఉంచలేకపోవడమే గాక, యూదు, అరబువర్గాలలో యే పక్షాన్ని సంతృప్తిపరచలేదని, అందువల్ల తాను ప్రతిఘటిస్తున్నానని సోవియట్ ప్రతినిధి ఆండ్రీ గ్రోమీకో నేటిరాత్రి భద్రతామండలిలో రష్యావైఖరిని స్పష్టపరచాడు విశ్వరాజ్యసమితి ప్రత్యేక సమావేశాన్ని యేర్పాటుచేయతగిన కారణాలేమీ కన్పించడంలేదని, అందుచేత లాగడ సమితి నియమించిన ఉపసంఘమే పాలస్తీనాకార్యవహారాన్ని నిర్వహిస్తుండాలని గ్రోమీకో తెలియజేశాడు, అమెరికా సూచించిన ధర్మకర్తృత్వ ప్రతిపాదన, పాలస్తీనా విభజనఘటికంగా ఉత్పన్నమయ్యే యిబ్బందులను ఏమాత్రము తొలగించలేదని, స్వార్థకాంక్షతో, రాజకీయ ప్రయోజనాలను, సమితివ్యవహారానికి ముడిపెట్టి, పాలస్తీనా విభజనను నిచ్ఛిన్నంచేసి అమెరికా అగ్రోమీకో ఆరోపించాడు పాలస్తీనా విభజనపై లాగడ విశ్వరాజ్యసమితి చేసిన నిర్ణయమే చాలా క్షుణ్ణచిత్తమైనదని, ఇప్పటికీ సోవియట్ ప్రభుత్వం విశ్వసిస్తున్నది యూదు అరబ్బుల జాతీయ ఆకాంక్షలను సంతృప్తిపర్చగల నిర్ణయమిది. బ్రహ్మాండమైన మెజారిటీ పాలస్తీనా విభజనపక్షాన్ని సమితి ఆమోదించింది ఈ పక్షం సమితిఆమోదం పొందేటట్లు చూడడానికి అమెరికాకూడా తన పలుకుబడిని యత్నపు విధానంచింది. పాలస్తీనా విభజన నిర్ణయం నిచ్ఛిన్నమయితే, విశ్వరాజ్యసమితిని అమెరికాపాలకులు స్మరించడం సర్వదా జరుగుతున్నది.

"అమెరికా కొత్త ప్రతిపాదనలను అరంచేసుకోవడం అంత కష్టంగాదు ఈ నూతనప్రతిపాదనల అంతర్యమేమిటో, అవి ఏ ఉద్దేశ్యంతో ప్రతిపాదింపబడినవో తెలుసుకోవడం దుర్ఘటంగాదు "అక్కడ శాంతిభద్రతలు పరిరక్షణ అనేసాకుతో, పాలస్తీనాను, బ్రిటన్, అమెరికాల సైనిక స్థావరంగా మార్చడానికే యీ నూతన ప్రతిపాదనలు ఉద్దేశింపబడినవి. ఈ ప్రతిపాదనలు ఆమోదింపబడినట్లయితే, విశ్వరాజ్యసమితి ప్రయోజనాలకు, ప్రపంచ శాంతికి భంగకరంగాఉండే కొన్ని దేశాల స్వార్థప్రయోజనాలకు బలిచేయడమౌతుందని అని సోవియట్ ప్రతినిధి గ్రోమీకో హెచ్చరించాడు గ్రోమీకో ఉపన్యాసానంతరం,పాలస్తీనాసమస్యపై మండలిచర్చ మరుసటివారంనాటికివాయిదాపడింది

నిజాం కాందిశీకులకు సౌకర్యాలు

కేంద్ర శాసనసభలో చర్చ

న్యూఢిల్లీ, మార్చి 30 ఈశేష అధినివేశ శాసనసభలో వి సి. శేషరావుగారు నిజాం కాందిశీకుల సహాయార్థం సంస్థాన పరిహద్దులలో కాందిశీకుల శిబిరాలను ప్రభుత్వం ఏర్పరుస్తుంటా అని అడగ్గా కాందిశీకులమంత్రి లేదన్నాడు

ప్రశ్న -అక్కడనుంచి కాందిశీకులు వస్తున్నారని మీకు తెలుసా?

జవాబు -పత్రికలలో చూస్తున్నాను. నిజమే అయివుంటుంది

విశ్వనాథదాసు-మంత్రిగారికి విషయమై ఏమీ తెలియదు. ఈ అజ్ఞానానికి కారణమేమిటి?

జవాబు -పాకిస్థాన్ కాందిశీకుల విషయంమాత్రమే నేను చూస్తున్నాను.

ప్రశ్న -అయితే హైదరాబాద్ కాందిశీకులకు వేరేమంత్రిని నియమించాలా? ప్రశ్నను తోసివేశారు.

దేశబంధు గుప్తా -ఈ విషయమై మద్రాసు, సి. పి ప్రభుత్వాలు ఇండియా ప్రభుత్వానికి ఏమైనా సూచించినవా?

జవాబు -వారు తెలియదు

అనంతశయనం -కేంద్ర ప్రభుత్వం ఈ విషయంలో జోక్యం కలిగించుకుని సౌకర్యాలెందుకుచేయదు? ఇంతలో ప్రధాని నెహ్రూ జోక్యం కలిగించుకుని ఈ కింది సమాధానం ఇచ్చాడు.

"ఈ విషయం రాష్ట్ర ప్రభుత్వాలకు కూడా సంబంధించినది వారుచేస్తున్నారు రాష్ట్రాలకు ఉన్న స్వాతంత్ర్యాన్ని వారు ఇండులో ఉపయోగించాలి కేంద్ర ప్రభుత్వం ఈ విషయమై మద్రాసు, సి. పి ప్రభుత్వాలతో సంప్రదిస్తునే వున్నది.

ప్రొ॥ రంగా కాందిశీకులకు సహాయం చేయటానికీ, రాష్ట్ర ప్రభుత్వాలను అందుకు ప్రోత్సహించటానికీ, కేంద్ర ప్రభుత్వం ప్రయత్నించిందా?

ప్రధాని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా వ్యవహారాలు నడుపుతుంది వారు సాయం అడిగితే చేస్తాము

పారిశ్రామిక సంధి

కార్మికమంత్రి జగజీవనరాం ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసూ, సోషలిస్టులు, పారిశ్రామికసంధిని ఆమోదించారని తెలియజేశాడు "ఇప్పటికి మిగిలిన అఖిల భారత కార్మిక సంస్థలతో సంప్రదింపులు జరుగుతున్నవి. ఏవైనా సంస్థలు అంగీకరించకపోతే వాటి శాఖలు విడివిడి సంధికి అంగీకరించవచ్చును. సంధిని అమలుపరిచే ఏర్పాట్లను ప్రభుత్వం త్వరలో ప్రకటిస్తుంది.

ప్రశ్న పరిశ్రమల యజమానులు ఒడంబడికను ఎంతవరకూ అమలుజరిపారు?

జవాబు ఆ విషయమై ఏమీ చెప్పదలచుకోలేదు

నావికపాఠశాల

నావికులకు పాఠశాలలను ఏర్పరచేవిషయమై వి. సి కేశవరావుగారు అడిగిన ప్రశ్నకు వాణిజ్యమంత్రి ఈక్రింది సమాధానం ఇచ్చాడు "వర్తక నౌకల్లో పనిచేయటానికి వచ్చే యువకులకు ప్రారంభ శిక్షణను ఇచ్చే పాఠశాలను నిర్మించే విషయమై నిపుణుల సంఘం ఆలోచిస్తున్నది వారినివేదిక పూర్తి అయిన తర్వాత నిర్ణయం చేయబడుతుంది."

అపహృతుల ఉద్ధరణ

1947 డిశంబర్ 16వ తేదీ నుంచి ఇండియా పాకిస్థాన్‌లలో ఈకింది విధంగా అపహృత స్త్రీలు ఉద్ధరింపబడ్డారని కాందిశీకుల మంత్రి నియోగి తెలియచేశాడు

"డిశంబర్ 16 మొదలు జనవరి 25 వరకూ—పాకిస్థాన్‌లో 1218, తూర్పు పంజాబులో 1576, జనవరి 26 మొదలు మార్చి 11 వరకూ—పాకిస్థాన్‌లో 1733, తూర్పు పంజాబులో 2236; పశ్చిమ పంజాబులో 974 మంది కాశ్మీర్ స్త్రీలు ఉద్ధరించబడ్డారు"

కార్పొరేషన్ కౌన్సిల్

బీదల గృహములకు పది లక్షలు

ఆదాయ వ్యయాలపై చర్చ

చెన్నపట్నం, మార్చి 31. నిన్న సాయంకాలం రిప్పన్‌బిల్డింగ్స్‌లో కార్పొరేషన్ కౌన్సిల్ డా॥ కృష్ణారావు అధ్యక్షతక్రింద సమావేశమై 1948-49 సంవత్సర ఆదాయ వ్యయవివరాలపై చర్చజరిపారు.

బీదలకు, మధ్యతరగతి వారలలో చిరిగి తక్కువవారికి ఇళ్లుకట్టించటానికి, ఇళ్లస్థలాలను సంపాదించటానికి రూ 10 లక్షలు మంజూరు చేయబడింది నగరంలోని రోడ్లపక్కన ప్రజలనడిచే దారులను బాగుచేయటానికి రూ 25 వేలు ప్రత్యేకించడమైంది

కౌన్సిల్ తిరిగి మళ్ళాటికి వాయిదా పడింది

కాకినాడలో పశువైద్యశాఖవారు ఏర్పరచిన పశుప్రదర్శనములో నుంచి ప్రదర్శకులకు కృష్ణాగోదావరిజిల్లా కలెక్టరు ఆర్. కోటీశ్వరరావుగారు మార్చి 28 న బహుమానములు పంచిపెట్టిరి.

పేపరు కంట్రోలు సడలింపు

ధరల కంట్రోలు ఉండును

మదరాసు, మార్చి 30 పేపరు పరైసెన్సు యిస్తూ యిదివరకు పంపరం చేస్తూఉండిన కంట్రోలు పద్ధతిని కొన్ని రకాలకు మినహా ఏప్రిల్ 1 వ తేదీనుండి మానివేయుటకు ప్రభుత్వం ఉత్తరవు చేసినది కాని కాగితం ధరల విషయంలోనూ యీ రాష్ట్రంనుండి విదేశములకు రవాణా విషయంలోను మాత్రం కంట్రోలు యుండును

శ్రీ ప్రకాశం సరిహద్దు పర్యటన

చెన్నపట్నం, మార్చి 31 శ్రీ టంగుటూరి ప్రకాశంగారు ఏప్రిల్ 1 నాడు కలకత్తా మెయిల్‌లో బయల్దేరి విజయవాడకు వెళ్తారు అక్కడనుంచి మూడురోజుల పాటు నైజాం సరిహద్దుల్లో—మునగాల ప్రాంతాల్లో పర్యటిస్తారు.

నగరమున గృహనిర్మాణ స్కీము

మదరాసు, మార్చి 30 అయినాకరంలో 500 యిండ్లు మధ్యతరగతివారిలో ముఖ్యబీదవారల నిమిత్తం కట్టుటకు ఒకస్కీమును ప్రభుత్వం ఆలోచిస్తున్నది రూ 2500 నిలువయగు యిండ్లను కట్టుటకు ప్రభుత్వం ఉద్దేశించి అందుకుగాను 50 ఎకరాల స్థలమును కొనదలచియున్నది

బైసాని మాధవబట్టి ధర్మనిధి

పైరోజులో (బంకాలనిధి) శ్రీమాట్టి. రామకృష్ణఅయ్యంగారు ప్రతి బుధ, గురువారములలో సాయంత్రం 6-15 గంటలకు విష్ణుపురాణం కాలక్షేపములు జరిపెదరు.

విశ్వ విద్యాలయపరీక్షలు-పత్రికా రచయితలకు సౌకర్యం

చెన్నపురి, మార్చి 30 ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంటర్మీడియేట్, బి ఏ. పరీక్షలకు కళాశాలల్లో చదువు నవసరం లేకుండా హాల్‌టికెట్ సౌకర్యం పత్రికా రచయితలకుకూడా ఇవ్వబడిందని ఆంధ్ర విశ్వవిద్యాలయం రిజిస్ట్రారు శ్రీ అయ్యదేవర కాళేశ్వరావుగారికి తెలియపరిచారు.

స్వభాషలో కళాశాలవిద్య

సాధ్యాసాధ్య నిర్ణయకమిటీని ఇండియా ప్రభుత్వంనియమించెను

ఢిల్లీ,మార్చి 30. కాలేజీలలోని విద్యార్థులకు ఆయాశాస్త్రములను మాతృభాషలో నేర్పుటకుగల అవకాశములను గూర్చి నిర్ణయించుటకై ఇండియా ప్రభుత్వ మొక కమిటీని త్వరలోనే నియమించును. కాలేజీచదువులోను సెకండరీ సూళ్ళ చదువులోను జాతీయ భాష ఎంతవరకు ఉపయోగపడగలదు. అట్టి జాతీయభాషను ఏలీకివుండవలెను అను విషయమునుకూడా యీ కమిటీ ఆలోచించవలెను ఇంగ్లీషును క్రమక్రమంగా తొలగించి జాతీయభాషను గాని ప్రాంతీయభాషనుగాని దీనిస్థానే ఉపయోగించవలెను పాఠ్యగ్రంథములను ఏరీతిగా తయారుచేయవలెను. ఆయా శాస్త్రముల సాంకేతిక పదజాలమును ఏరీతిగా తయారుచేయవలెను అను విషయములను ఆలోచించును.

నిర్బంధ ప్రాథమిక విద్య

దేశమంతటను నిర్బంధ ప్రాథమిక విద్యావిధానమును అమలు పరచుటకై కావలసిన ద్రవ్యమును ఏరీతిగా సమకూర్చవలెనను విషయమై ఆలోచించుటకు ఇండియా గవర్నమెంటు మరొక కమిటీని నియమించును దేశంలో విద్యాధిక

"అంతిమ విజయం మనదే"

షేక్ అబ్దుల్లా ఆశాభావం

జమ్మూ, మార్చి 29 "పాకిస్థాన్‌పైగాని, మరి ఏ ఇతరదేశంపైగాని కాశ్మీరీ లెప్పుడూ ద్వేషభావం వహించలేదు. ప్రస్తుత యుద్ధానికి కారణమేమంటే వారు కేవలం స్వతంత్రంగా జీవించలేనని అనుకోటమే. ఇది జిన్నాగారికి గిట్టక మనపైకి వేలకొలది కొండజాతివారిని పంపిస్తున్నాడు. మనది ధర్మయుద్ధం. తప్పక విజయం మనకే లభిస్తుంది" అని కాశ్మీర్ ప్రధాని షేక్ అబ్దుల్లా నేడు తన ఆశాభావం వెల్లడించాడు. జమ్మూ కాశ్మీర్ రేడియో శాఖవారు భారత సైనికుల వినోదార్థం తేనీటి విందు చేసిన సందర్భంలో షేక్ అబ్దుల్లా వారితో యీ విధంగా ప్రసంగించాడు.

"ఇండియాకు స్వాతంత్ర్యంరాకముందు మీరు ఇతర దేశాల విముక్తికోసం పోరాడేవారు. కాని ఈ కాశ్మీర్ యుద్ధం మీ స్వరాజ్య యుద్ధం. ఇది మీ ప్రభుత్వ కర్తవ్యం. మీరు సమయానికి వచ్చి కాశ్మీర్ ప్రజలను ఆదుకొన్నందులకు మీకు ఎల్లప్పుడూ కృతజ్ఞులం. మహాత్ముని ఆదర్శాల కనుగుణమైన దేశాన్ని నిర్మించే బాధ్యత మీ పైనే ఉన్నది."

కాశ్మీర్ సమస్య పరిష్కారానికి మాంచెస్టర్ పత్రిక సూచన

మాంచెస్టర్, మార్చి 30: కాశ్మీర్ సమస్య పరిష్కారానికి పాకిస్థాన్ ఇండియా, ప్రభుత్వాలతో ఒక మధ్యవర్తిని నియమించి, తెరమరుగు సమాలోచనలు జరిపితే సులువుకాగలదని లిబరల్‌పక్ష పత్రిక "మాంచెస్టర్ గార్డియన్" నేడు సంపాదకీయంలో సూచించింది. మధ్యవర్తి లాంఛన ప్రాయంగా మధ్యవర్తిత్వం వహిస్తే చాలునట. బహిర్గతంగా జాగ్రత్తవాదాలు జరిపినందువల్లనే అంతర్జాతీయ రాజకీయాల్లో అగ్రరాజ్యాల రాజకీయపు పెత్తులలో చిక్కుకొని ఇంతవరకూ పరిష్కారం కాలేదని ఈ పత్రిక అభిప్రాయం

ఆహార రాజకీయానుభవం, ఆయుధ సంపదగల బ్రిటిష్ ప్రభుత్వం కూడా పరిహార్దులో ఎన్నడూ శాంతి నెలకొల్పలేక పోయింది. ఇప్పుడు రెండు ఆధినివేశాలకూ కూడా పరిహార్దు కాసులవల్ల ప్రమాదం సంభవిస్తున్నప్పటికీ, ఇదంతాకలిసి ప్రమాదాన్నెదుర్కొనేబదులు, తమలో తాము తగవులాడుటయే ఈ సమస్యకు మూలం అని పత్రిక వ్రాసింది. కాశ్మీరంలో యుద్ధం మానివేసాక ఉభయ ఆధినివేశాలమధ్య సామరస్యం చెడ్డంమాత్రంలోపోదు. దక్షిణాసియాలోనే శాంతికి అవకాశం ఉండదు అని కూడా పత్రిక వ్రాసింది.

భారతప్రభుత్వముపై భద్రతామండలికి ఖాసీ సంస్థానాధిపతి ఫిర్యాదు

ఢాకా, మార్చి 28: భారతసైన్యాలను సంస్థానమునుండి వెంటనే ఉపసంహరింపచేయాలని కోరుతూ అస్సాంలోని పెద్దదైన ఖాసీ సంస్థానాధిపతి భద్రతామండలికి ఫిర్యాదు చేశాడని సంస్థానకార్యదర్శి, విక్లిఫ్ ప్రటించాడు. విక్లిఫ్ లేక్ సక్సెసుకు రాడుతున్నాడు. ఖాసీ సంస్థానాలలో ఈ లాంగ్‌స్టోయిక్ భారతయూనియన్‌లోచే విచారించి స్వతంత్రం ప్రకటించింది. భారతప్రభుత్వం ఈ పనిని నిరాకరించి మార్చి 9 వ తేదీన సంస్థానంలోనికి అస్సాం రైఫిల్ దళాన్ని పంపింది ఈ సంస్థానం ప్రస్తుతం భారతప్రభుత్వ ఆక్రమణలోవుంది. ఇది అస్సాంగ జధాని, షిల్లాంగుకు 60 మైళ్ళదూరంలో ండి దీ వైశాల్యం వెయ్యిచదరపు ళ్ళు జనస ఖ్య ప హేనులేలు సంస్థానాధిపతి ండిట్ నెహ్రూకు భారత ప్రభుత్వ కార్యదర్శికి ఖండన తెలియపరచాడు.—గ్లోబ్.

బిటన్‌లో రాజరికం రద్దు కావాలి

సౌత్‌పోర్టు (ఇంగ్లండు), మార్చి 29: బ్రిటన్‌లో రాజరికాన్ని రద్దుపరిచి సామ్యవాద ప్రజాస్వామ్య స్థాపన (సోషలిస్ట్ రిపబ్లిక్) నెలకొల్పాలని బ్రిటన్‌లోని స్వతంత్ర కార్మికసంఘం కార్యకర్తల సదస్సు ఒక తీర్మానం చేసింది. తీర్మానంపైన ఎట్టి చర్చ జరుగలేదు.

సి పి. లో పత్రికోద్యోగుల స్థితిగతుల విచారణ

నాగపూర్, మార్చి 29 వార్తాపత్రికా పరిశ్రమను గురించీ, వార్తాపత్రికోద్యోగుల ఆర్థిక స్థితిగతులు, సియామక విధానాలను గురించీ విచారించటకు మధ్యరాష్ట్ర ప్రభుత్వం ఒక విచారణ సంఘాన్ని నియమించింది.

సవరణ

మార్చి 31 వ తేదీ ఆంధ్రపత్రిక బాలకపేజీలో మొన్నటిదగిన వర్ణనం అనే శీర్షికన ప్రచురితమైన సంపాదకీయంలో పశ్చిమ గోదావరిజిల్లా అనటకు బదులు తూర్పు గోదావరి అని చదువుకొన ప్రార్థన. అందటిలోనూ వార్తలోకూడ తూర్పు గోదావరికి బదులు పశ్చిమగోదావరనే పడినది. అదికూడ పొరబాటు.

ఎం. ఆర్. పాట్నీ ప్రభృతుల అరెస్టు

స్వతంత్ర అభ్యుదయ ప్రజాపక్షం నాయకుల ఖండన

హైదరాబాద్, మార్చి 30: ఎం. ఆర్. పాట్నీ, కె. రాజాచారి, మాధవరావు అన్వారీ, ధరణీధర్ శాంగీగార్లను నేడుదయము హైదరాబాదు రక్షణ నిబంధనల ననుసరించి అరెస్టు చేసిరి. ఈ నలుగురిని డిటెయిన్ చేసిరి.

పాట్నీ, అన్వారీగా ర్లిరు వుదరను హైదరాబాదు స్వతంత్ర అభ్యుదయపక్షం సభ్యులు. అన్వారీగారు ఆ పక్షము కార్యదర్శి కూడ, ఆ పార్టీ సభ్యులలో మిగతావారి తోపాటు వీరును శాసనసభా సభ్యత్వములకు రాజీనామా లిచ్చిరి.

పాట్నీగారు సికందరాబాద్‌లో ప్రముఖ న్యాయవాది. మరి నిసిపల్ కమిటీ సభ్యుడు.

అన్వారీగారు హైదరాబాదు కోఆపరేటివ్ ఇన్‌సూరెన్సు సొసైటీ (బషీర్‌బాగ్) మేనేజరు. రాజాచారిగారు సంఘ సంస్కర్త. 10 ఏండ్లు ప్రజాసంగడిపి 1946 చివరములోనే సంస్థానము ప్రవేశించిరి. ధరణీధర్‌గారు అడ్వకేటు.

పాట్నీ ప్రభృతులను అరెస్టుచేసిన ప్రభుత్వచర్యను ఖండించుచు, స్వతంత్ర అభ్యుదయ ప్రజాపక్షపు నాయకులు మన్ మోహన్‌లాల్, లక్ష్మణ్‌రెడ్డి, రాజా రామేశ్వరరావు, రాజా రామేశ్వరరావు మాణిక్యలాల్ గుప్తగార్లు ఒక ప్రకటన చేసిరి. మితవాదులు, చట్టసమ్మతమైన పద్ధతులలో పౌరస్వత్వములకొరకు, బాధ్యతాయుత ప్రభుత్వముకొరకు కృషిచేయువారు అయిన పాట్నీ, అన్వారీగార్లను అరెస్టుచేయుట చాల ఆందోళన జనకముగనున్నది శాసనసభను బహిష్కరింపవలెనని కాంగ్రెసు ఆదేశించినను, శాసనసభలో ఉండి తమ లక్ష్యముకొరకు కృషిచేయవలెనని వీరు శాసనసభలో ప్రకటించిరి కాని ప్రభుత్వ మవలంబించిన ఆత్మవిఘాత విధానమునకు అసమ్మతిగ వీరు కూడ తమ సభ్యత్వములకు రాజీనామా లిచ్చిరి. నిజాము ప్రభుత్వము ఒక చెంప రాజకీయప్రతిష్టంభనను సమసరముగ పరిష్కరించుటకు ప్రయత్నించుచున్నట్లు ప్రజలకు నచ్చచెప్పుటకు నిర్విరామ ప్రచారము చేయుచు, మరొకచెంప అత్యంత మితవాదులైన రాజకీయ నేతలనుకూడ తీవ్ర దమననీతికి గురిచేయుచున్నది. ఇట్టి యెడ ప్రభుత్వ ప్రయత్నములు నిజాయితీగ నిర్వహించుచున్నట్లో బోధపడలేదు ప్రభుత్వము తన ప్రజాస్వామ్య ప్రతికూల పరిపాలనను స్థిరముగా ఉంచుకొనుటకు ఇత్తెహాదుల్ ముస్లిమీన్‌వంటి మతతత్వసంస్థల సహాయము పొందుచున్నట్లు దినదినము స్పష్టపడుచున్నది రజాకార్లకు ఉద్యోగము చెప్పించక పోవుటయేగాక వారు చేయు అత్యాచారములలో పనుమక్కువ, వల్లె ప్రాంతములలో ప్రజల ఆస్తి, ప్రాణ, మానములకు భద్రతలేకుండ చేయుటే ఇందుకు ప్రబలనిదర్శనము. ఇక సైనను ప్రభుత్వము వెంటనే రాజకీయ ఖైదీలందరినీ విడుదలచేసి, రజాకార్ల దౌష్ట్యమును నిషేధించి ప్రధాన శత్రువులు రెండింటినీ సమూలనాశనమర్చి ప్రతిష్టంభనను పరిష్కరింపప్రయత్నించవలెను. బాధ్యతాయుత ప్రభుత్వము ప్రాథమికముగా రాజ్యాంగ రచించుటకు ప్రజాపరిషత్తును ఏర్పరచుటకు ప్రయత్నించవలెను. అందు అల్పసంఖ్యాకులకు తగు రక్షణలు ఏర్పరచవలెను. లేనిచో హైదరాబాదు భవిష్యత్తు అంధకారంగురుకునని భయపడుచున్నాము అని ఆ ప్రకటనలో వివరించిరి.

మహాత్ముని మౌనికం

సర్వోదయ సమాజంవారి ఆధ్వర్యమున మహాత్ముని 2 వ మౌనికం ఈరోజు సాయంత్రం జరిగినది. సూత్రయజ్ఞము, ప్రార్థనలు, గాంధిసౌరస్వత్ భజనము జరిగినవి.

స్వ. వి.

మైసూరు కాంగ్రెసు సహాయం

బెంగళూరు, మార్చి 30: అఖిల మైసూరు కాంగ్రెసు సంఘము నేడు టి. సిద్ధలింగయ్యగారి అధ్యక్షతను సమావేశమై, నిజాము ప్రజాపోరాటమునకు సహాయము చేయు విషయమై కార్యకర్తలు తయారు చేసిన తీర్మానమును ఆమోదించెను. ఈ విషయమై జరిగిన చర్చలో కర్నాటక రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడు నిజలింగప్పగారు మైసూరులో నియమింపబడిన సంఘము నిజాం ప్రజాపోరాటమునకు సాధ్యమైనన్ని విధముల సహాయము చేయుచుండెనని.

పెట్రోలు బంకులకు సీళ్ళు

పెట్రోలు రేషనింగు అధికారులు నిన్న సాయంత్రము సంస్థానములోని పెట్రోలు బంకులన్నిటికి సీళ్ళువేసిరి. గత 10 రోజులలో పెట్రోలు పట్టుయి ఏమీ జరుగనందున కారణపృచ్ఛనోటీసు ఇట్టు చేసిరి రేషనింగుఖాతాలు సరవలనుబట్టి ప్రత్యేక కూపన్లిచ్చెదరు. ఏప్రిల్‌తో పూర్తి యే 3 నెలలకు ఈ సంస్థానమున

గుడివాడ మునిసిపల్ చైర్మన్ శ్రీ గోనుగుంట్ల సుబ్రహ్మణ్యగుప్తగారు 1924 నుండి కాంగ్రెస్ కార్యకలాపములలో పాల్గొనుచున్న దేశసేవకుడు.

కు 88 వేల టన్నుల పెట్రోలు కేటాయించిరి. అందులో కొంతవచ్చినది. (స్వ. వి)

కడేపూర్‌లో గృహదహనాలు

చెన్నపట్నం, మార్చి 29. గుల్బర్గా జిల్లా కల్యాణీతాలూకా కడేపూరులో మార్చి 19 న 150 మంది రజాకార్లు, మగవాళ్ళు పొలములకు పోయినప్పుడు ఇళ్ళన్నియు తగులపెట్టి, 5 లక్షల ఆస్తి దోచుకు పోయిరని సంస్థానకాంగ్రెస్ కేంద్ర కార్యాలయంవారు ప్రకటించిరి. 9 మందిని నిలువునా కాల్చివేసిరని, 80 లేక 40 మంది గాయపడిరని, గ్రామమంతా నిర్మానుష్యమైపోయెనని కూడ ప్రకటించిరి.

నాణెముల చలామణి శాసనంలో మార్పు

నిజాం ప్రభుత్వం గత డిసెంబరులో అనుమతి జరిపిన నాణెముల చాలామణి శాసనమును మార్పు చేయుచు, సంస్థానము చూడవచ్చువారు, ప్రయాణీకులు సంస్థానములో భారత నాణెములు ఉపయోగించవచ్చునని ఉత్తరువు చేసినది.

నక్ వాల్టరు ఈ ఎంపికటను

హైదరాబాదు, మార్చి 27. నైజాము వారికి రాజ్యాంగ సలహాదారైన సర్ వాల్టర్ మాంకటన్‌గారున్ను, ఆయన పత్నియున్ను నేడు కరాచీ నుండి హైదరాబాదు చేరిరి.

సర్ సి. పి రామస్వామయ్యరు

కలకత్తా, మార్చి 28: ఏప్రిలు 21 తేదీ సర్ సి. పి రామస్వామయ్యరు గారు మెక్సికోనుంచి ఇండియాకు తిరిగి వచ్చెదరు. వీరు తిరిగి వచ్చుటకు పూర్వం పెన్సిల్వేనియాలో బోధపడలేదు ప్రభుత్వము తన ప్రజాస్వామ్య ప్రతికూల పరిపాలనను స్థిరముగా ఉంచుకొనుటకు ఇత్తెహాదుల్ ముస్లిమీన్‌వంటి మతతత్వసంస్థల సహాయము పొందుచున్నట్లు దినదినము స్పష్టపడుచున్నది రజాకార్లకు ఉద్యోగము చెప్పించక పోవుటయేగాక వారు చేయు అత్యాచారములలో పనుమక్కువ, వల్లె ప్రాంతములలో ప్రజల ఆస్తి, ప్రాణ, మానములకు భద్రతలేకుండ చేయుటే ఇందుకు ప్రబలనిదర్శనము. ఇక సైనను ప్రభుత్వము వెంటనే రాజకీయ ఖైదీలందరినీ విడుదలచేసి, రజాకార్ల దౌష్ట్యమును నిషేధించి ప్రధాన శత్రువులు రెండింటినీ సమూలనాశనమర్చి ప్రతిష్టంభనను పరిష్కరింపప్రయత్నించవలెను. బాధ్యతాయుత ప్రభుత్వము ప్రాథమికముగా రాజ్యాంగ రచించుటకు ప్రజాపరిషత్తును ఏర్పరచుటకు ప్రయత్నించవలెను. అందు అల్పసంఖ్యాకులకు తగు రక్షణలు ఏర్పరచవలెను. లేనిచో హైదరాబాదు భవిష్యత్తు అంధకారంగురుకునని భయపడుచున్నాము అని ఆ ప్రకటనలో వివరించిరి.

మహాత్ముని మౌనికం

సర్వోదయ సమాజంవారి ఆధ్వర్యమున మహాత్ముని 2 వ మౌనికం ఈరోజు సాయంత్రం జరిగినది. సూత్రయజ్ఞము, ప్రార్థనలు, గాంధిసౌరస్వత్ భజనము జరిగినవి.

స్వ. వి.

మైసూరు కాంగ్రెసు సహాయం

బెంగళూరు, మార్చి 30: అఖిల మైసూరు కాంగ్రెసు సంఘము నేడు టి. సిద్ధలింగయ్యగారి అధ్యక్షతను సమావేశమై, నిజాము ప్రజాపోరాటమునకు సహాయము చేయు విషయమై కార్యకర్తలు తయారు చేసిన తీర్మానమును ఆమోదించెను. ఈ విషయమై జరిగిన చర్చలో కర్నాటక రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడు నిజలింగప్పగారు మైసూరులో నియమింపబడిన సంఘము నిజాం ప్రజాపోరాటమునకు సాధ్యమైనన్ని విధముల సహాయము చేయుచుండెనని.

పెట్రోలు బంకులకు సీళ్ళు

పెట్రోలు రేషనింగు అధికారులు నిన్న సాయంత్రము సంస్థానములోని పెట్రోలు బంకులన్నిటికి సీళ్ళువేసిరి. గత 10 రోజులలో పెట్రోలు పట్టుయి ఏమీ జరుగనందున కారణపృచ్ఛనోటీసు ఇట్టు చేసిరి రేషనింగుఖాతాలు సరవలనుబట్టి ప్రత్యేక కూపన్లిచ్చెదరు. ఏప్రిల్‌తో పూర్తి యే 3 నెలలకు ఈ సంస్థానమున

"ధాన్య సేకరణలో ఆంధ్రసోదరులు సహాయ పడవలెను"

ప్రధాని రామస్వామి రెడ్డియార్ విజ్ఞప్తి

చెన్నపట్నం, మార్చి 31: "మన రాష్ట్రాన్ని ఎదుర్కొంటున్న ఆహారసమస్యను కేంద్రప్రభుత్వంవారు కొంతవరకు పరిష్కరించటానికి ప్రయత్నిస్తున్నారు. అందుకల్ల మన బాధ్యతలు ఎక్కువవుతాయి. ఆంధ్రప్రాంతంలో మామూలుకన్న ఎక్కువ పంటపండింది. పశ్చిమాలలో వర్షాలు లేనందువల్ల, తమిళ్, మళయాళ ప్రాంతాల్లో మెట్టమాగాణిపంటలు రెండూ దెబ్బతిన్నాయి ఒక్క తంజావూరులో మాత్రం పంటలు నిల్చాయి, కాబట్టి తమ తమిళ్, మళయాళ సోదరులను రక్షించటం ఆంధ్రసోదరుల ధర్మం. ముఖ్యంగా కోస్తా జిల్లాలలో ఆహారధాన్యాలను బాగా సేకరించి, తడికర జిల్లాలకు పంచిపెట్టాలి కోస్తా కృషకసాయకులు పంటలో నూటికి 40 వంతులు మాత్రమే ఇచ్చారు. సేకరింపబడిన ధాన్యంలో ఇంకా నూటికి 60 వంతులు మిగిలేవున్నది" అని మద్రాసు ప్రధాని శ్రీ ఓమందూరు పెదరామస్వామిరెడ్డి నిన్న రాత్రి ఆల్ ఇండియా రేడియో, మద్రాసు కేంద్రంనుంచి ఆంధ్ర రైతులకు విజ్ఞప్తిచేసుకున్నారు

శ్రీరామస్వామిరెడ్డి ఇంకా ఇట్లాప్రసంగించారు: ప్రతంచమంతటా, ముఖ్యంగా భారతదేశంలో విచ్ఛిన్న కార్యక్రమాలెక్కువైనాయి మహాత్ముడు తన జీవితంతో ఏ ఆదర్శాలకైతే వినియోగించాడో, ఏ విధానంద్వారా స్వరాజ్యసంపాదన చేశాడో, ఏ ఆదర్శాచరణలో తన ప్రాణాన్నికూడా పోగొట్టుకున్నాడో, ఆ ఆదర్శాలను మరచి పోయాము. ఈ మరుపు ఏ ఒకవ్యక్తికిగాని, మనదేశానికి గాని క్షేమకరంకాదు అది ప్రతివారికి తెలుసు. స్వార్థం, ఆశ, అసూయవల్ల ఎంత పెద్దవారుకూడా గడ్డివారై పోతారు. రాజకీయ ప్రాముఖ్యతను అధికార దౌన్నత్యమును ఆశించి కొందరు కలుమత విద్వేషాన్ని రగుల్చుతారు. బలహీనులకు అండగావుండి, వారి సమస్యలకు ప్రాధాన్యం ఇవ్వటం అటుంచి ఆ బలహీనుల వినాశానికి కొందరు దారితీస్తారు. ఇందువల్ల దేశములో కష్టాలు ఎక్కువై పోతున్నాయి. కష్టాలు తొలగాలంటే విద్యావంతులు, రాజకీయనేతలు, పెద్దలు అంతా తమ తమ తప్పిదాలను గుర్తించుకొని, తమ్ముదాము సంస్కరించుకోవాలి." అని శ్రీ రామస్వామిరెడ్డి బోధలుచేశారు. ఆపైన ఆంధ్ర ఆహార పరిస్థితిని పరిశీలించుకోటానికి కోస్తా ఆంధ్ర జిల్లాల వారు ముందుకు రావాలని కోరుతూ, మార్చి 20 నాటివరకూ సేకరింపబడిన ధాన్యం 284527 టన్నులు మాత్రమే వస్తున్నారు. కాని అసలు 708700 టన్నులు వసూలు కావాలి. తూ. గోదావరిలో 121800 టన్నులకు బదులు 64280; గుంటూరులో 84000 కు బదులు 28072; కృష్ణాలో 179200 కు బదులు 88462; నెల్లూరులో 50000 కు బదులు 12698; పశ్చిమగోదావరిలో 273700 కు బదులు 91015 టన్నులు మాత్రమే వసూలయింది అని చెప్పారు

"కొన్ని ప్రాంతాలలో ఒక పార్టీవారి ప్రోద్బలం మూలాన కొందరు ధాన్యాన్ని ఇవ్వటం లేదని తెలుస్తోంది. వానలు లేకున్నా, కొద్దిగా పండిన కొన్ని ప్రదేశాల్లో, ఆ పంటలను కోయవద్దని కమ్యూనిస్టులు ప్రచారం చేశారని కూడా తెలుస్తున్నది. తమ పార్టీని బలపరచుకోటానికి, ఈ గడ్డుదినాల్లో అమాయక రైతులలో దుష్ప్రచారం చేయటం ఘోరం. ఇలాగే మిల్లుల్లోని కార్మికులను మధ్యవర్తుల తీర్పులను లక్ష్యపెట్టకద్దని ప్రోత్సహిస్తూ, సమ్మెలు చేయిస్తున్నారు. దీనివల్ల గుడ్డల ఉత్పత్తి కూడా సంక్షోభిస్తోంది. మిల్లు యజమానులు కూడా కార్మిక లోకంలో కలిగిన చైతన్యానికి అనుగుణంగా ప్రవర్తించటం మానివేసి, లాభాలకోసమే పనిచేస్తున్నారు. కోయంబత్తూరులో గత 10 వారాల ప్రతిష్టంభన ఫలితంగా 34000 బేళ్ల నూలు, 34 ల. గజాలగుడ్డ నష్టమైంది. దీనివల్ల 40 వేల కార్మికులకూ, అనేకులు చేనేత పనివారుకూడా బాధపడుతున్నారు. ఇదంతా చూస్తే పెట్టుబడిదారులు, కార్మికులు, రాజకీయవాదులు అంతా కలిసి జాతియొక్క క్షేమాన్ని కాలదన్నుతున్నట్లు కనపడుతున్నది. ప్రజలకు తిండి, బట్ట కరువైపోతున్నవి. ప్రజలంతా, ఇలాంటి పరిస్థితినుంచి ప్రభుత్వాన్ని రక్షించటానికై, ప్రభుత్వంతో సహకరించాలి" అని శ్రీ పెదరామస్వామిరెడ్డి ప్రసంగించారు.

కూర్మయ్యగారి సంచారం

గౌ॥ వి. కూర్మయ్యగారు 30 న బయలుదేరి గుంటూరువెళ్ళి అనంతరం 3, 4 తేదీల్లో జరుగబోవు నిమ్న జాతి సభ కార్యకర్తల చర్చలలో పాల్గొనుటకు వెళ్లుచున్నారు 6 న విజయవాడ మీదుగా దివి కైకలూరుతాలూకాలలో సంచారం చేస్తారు.

మదరాసు ధరలు

మదరాసు, మార్చి 31.

జేరుసెనగ (581 నూ 1-8 ఎక్సు కోస్తా గిడ్డంగులు) పెషీ (సేల్స్‌టాక్సు తోసహా) ఇజారు	రు. 187-0-0
ఆఫీసువద్ద	రు.
జేరుసెనగనూనె: ఎక్సుసెల్లర్ (టాల్‌కోల్) (సేల్స్‌టాక్సుతోసహా)	రు. 291, 292
(గ్యారంటీ)	
ఆముదం ఇజారుడెలివరీ ఎక్సుసెల్లర్ కర్ ఇంగ్లీషుకొండి 500 పౌనులు Kలకి	రు. 848-8-0 851
కొంకాయనూనె (89 పౌను Kల డబ్బా)	రు. 20-12-9

బంగారు-వెండి నేటి మధ్యాహ్నం 1 గంటకు పరగణ 1-8 ఎడ్వర్టు జొన్న సేల్స్‌టాక్సుతో సహా వెల 72-8-0 పెట్లా బంగారు తులం 111-8-0 మూసబంగారు 109-8-0. నిమువెండి తులం 100-8 (రాశి) 169-8-0 తులం వెండి 1-8 1-11-6.

పంచదార

2 అందరు "కాన్పూరు"	రు.
2 అందరు "ఆరినగర్"	రు. 104-8-0
2 అందరు "వుయ్యూరు"	రు. 104 0-0

న్యూయార్కు దూది

న్యూయార్కు, మార్చి 30

మే	35.26/35 80	జూలై 34.63/34 67
అక్టోబరు	31.75/ 31 78	డిసెంబరు 31.09/31.09
మార్చి	30.81/నా॥	మే 30.50/నా॥
జూలై	29,78 నా.	

మిడ్లింగ్ హోజరు 36 20

మే	(గరిష్టధర)	35 43
	(కనిష్టధర)	35 22

మే బాయిదా ధరలు

నేటి ప్రారంభం	వెల	35 28
నిన్న		34 97
,, ముగింపు	వెల	35 26
నిన్న		35 26

మనసారచెందిని

ఎరుపు, తెలుపు, పసుపు, చుడుపగల అంటు వ్రణములమ్యాదులను అందించును. పీసా రు 2-4-0 అదనపావమునకు పంపిని అక్షరం పీసా రు 1/- పోస్టేజి ప్రత్యేకం. పి. ఇ. పి. అండ్ కంపెనీ, ఆయుర్వేదవిభాగం, పెరిగేపి, నెల్లూరుజిల్లా.

ఈ ఆశ్చర్యకరమైన ద్రవనివారిణి మలేరియా కుఱువులకు వాడండి.

పి తెమిమవద్ద లేదా ఇజారులో దొరకును.

డి.డి.డి. ప్రిస్క్రిప్షన్

D.D.D. PRESCRIPTION

కే. సి. పి. లిమిటెడ్, ఉయ్యూరు.

ప్రకటన

మద్రాసు, కెతడ్రల్, నెం 42. ఏ పీటర్సురోడ్డువద్ద ఇళ్లకు మా చక్కెర సేల్సుడిపో తెరచియున్నామనియు, డిలివరీ చేయుటకు సిద్ధంగా చక్కెర స్టాకులు ఆచట నుంచబడినవనియు తెలుప సంతసించుచున్నాము. బోనస, చిల్లరవర్తకులు పై అడ్రసువద్ద విచారింపవచ్చును. లేదా నెం 86298 కు ఫోన్ చేయవచ్చును

(సం) వి. రామకృష్ణ,
సి ఐ. ఇ., ఐ సి. ఎస్. (రిటైర్డు) మేనేజింగు డైరెక్టరు.

అన్నిరకముల నోటిపుగాళ, పాకాలసాల, మా పేరొందిన "దిల్ మోహినీ జార్దా & పాన్ బహార్"

కావలసివచ్చినప్పుడు ఎల్లప్పుడు మమ్ము జ్ఞాపకముంచుకొనండి.

MATHU RAM BENI RAM Ltd.,
Post Box No. 11, Benares.

ఫ్రీకాంపిల్సుకు, ధరల జాబితాకు వ్రాయండి. జాబులు యింగ్లీషులో వ్రాయవలెను.

బ్రాంచీలు: కలకత్తా – బొంబాయి – రంగూను.

పాత్రుడుగారి బాలసంజీవిని (Regd)

పిల్లల లివర్ అండ్ స్ప్లీన్ వ్యాధులను నివారించును.

డాక్టరు పిళ్లాపాపయ్యపాత్రుడు అండ్ బ్రదర్స్

11, దక్షిణ మాడవీధి, పైలాపూరు, మదరాసు.

కుంభకోణము బ్రాంచి: 7, పారంగపాణి రోడు, తూర్పువీధి.

తిరుచినాపల్లి బ్రాంచి: 15 పుళియంపట్టివీధి, శెంబుకళం. P. O

TINY DROPS OF WATER make the mighty RIVERS FLOW.

...చిన్నచిన్న జలకణములు చేరి మహానదులై మన మాతృభూమిని ప్రవహించి మనకు నీటిని, ఆహారమును, సర్వసౌఖ్యములను ప్రసాదించుచున్నవి.

ఇదేవిధమున ప్రతివ్యక్తియు తన జీవితముపైన చేయు భీమా ఎంత కొద్దిదైనను మన జీవితాభ్యుదయమునకు దోహదమిచ్చు మహోన్నత భీమా కంపెనీలను నిర్మించుచున్నది.

ఇరువది సంవత్సరముల క్రితము పట్టాదార్ల చేతనే స్థాపింపబడినం. 10, మౌంట్ రోడ్డు మదరాసునందు హెడ్డాఫీసు కలిగియున్న ఇండియన్ మ్యూచువల్ లైఫ్ అస్సోసియేషన్ లిమిటెడ్, నిరంతరాభివృద్ధినందుచు జీవిత భీమాయందలి ఉత్తమ ప్రయోజనములనన్నిటిని, అనగా రక్షణ-బద్రత-సేవ-స్వపరిపాలనములను ఇచ్చుచున్నది.

మద్రాసులోనే హెడ్డాఫీసు కలిగి ఇండియన్ మ్యూచువల్ జనరల్ ఆన్సురెన్సు సొసైటీ లిమిటెడ్ కూడ ఇదే విధముగ స్వపరిపాలితమైన సంస్థ. మోటారు, ప్రమాదములు, అగ్నిశాఖలలో మీకు భీమా రక్షణ మిచ్చుచున్నది. వీటినిగురించి మీరు ఎక్కువ వివరములు తెలిసికొనుట ప్రయోజనకరము.

వివరములకు వ్రాయగోరెదము:

INDIAN MUTUAL LIFE ASSOCIATION LTD., & GENERAL INSURANCE SOCIETY LTD....

10, MOUNT ROAD, MADRAS.

FAS-1-4

ఒరిస్సాలో విద్యా బోధనా భాష

ఒరియాయేనని విద్యామంత్రి ఉద్ఘాటన

భాషాధారక అల్పసంఖ్యాకులకు గల అవకాశాలు

(స్వకీయ విశేషము)

కటకం, మార్చి 27: ఒరిస్సా ప్రభుత్వము విద్యార్థులకు ప్రాథమిక తరగతులలో మాత్రము సాధ్యము, అనుసరణీయము అయినంతవరకు మాతృభాషలలో విద్యాబోధ జరుగునట్లు చేయగలదని, ఆ పైతరగతులలో రాష్ట్ర ప్రాంతీయభాషలలోనే విద్యాబోధ జరుగునని ఒరిస్సా విద్యామంత్రి శ్రీ లింగరాజ మిశ్రాగారు నిన్న శాసనసభలో విద్యాశాఖ డిమాండుపై శ్రీ గాదె నారాయణమూర్తిగారి విమర్శకు సమాధానముగ వెల్లడించిరి.

శ్రీ గాదె నారాయణమూర్తిగారు విద్యాశాఖ డిమాండుపై మాట్లాడుచు, విద్యాబోధ మాతృభాషలలో జరుగవలెనన్న సిద్ధాంతమును అంగీకరించినట్లయిన, ద్విభాషా ప్రాంతములలోకూడ ఆ సిద్ధాంతము అమలుజరుపుటకు ప్రభుత్వము సాధన విధానము లన్వేషింపవలెనని విన్నవించిరి బరంపురం, పర్లాకిమిడి, జయపురంలలో ఎక్కువమంది విద్యార్థులు, విద్యార్థినులు ఆంధ్రులు. వారికి విద్యాబోధ మాతృభాష అయిన తెలుగులో జరుగవలెను. ఇందుకు కొన్ని చిక్కులున్నవని ప్రభుత్వము వచ్చును అందులో ముఖ్యమైనది ఆర్థికము కావచ్చును. కాని ప్రభుత్వ విందుకు కేంద్రప్రభుత్వముతో సంప్రతించి సామ్య ఏర్పాటుచేయుదమనెను.

అల్పసంఖ్యాకుల హక్కుల రక్షించుట, వారి బిడ్డలకు మాతృభాషలో విద్యాబోధ జరుగుట కవకాశము కలిగించుట వారివిధి అల్పసంఖ్యాకులయినను తగినంత ఎక్కువమంది ఒకచోట లేనప్పుడు ఈ కోరిక అసమంజసమే. పూరీ, కటకం, బాలసూరులలో 10 లేక 12 మంది ఆంధ్రులున్నారనికి వేరే పాఠశాల పెట్టవలెననిగాని, మాతృభాషలో బోధింపవలెననిగాని అడుగజాలము. కాని తరగతులు, సెక్షనులు, పాఠశాలలు పూర్తిగ ఆంధ్రులతో కూడి వున్నప్పుడు ఆ ఏర్పాటు చేయుట అంత నష్టము కాదు. నేను కోరునది, నూచించునది ఆజ్ఞ అని నారాయణమూర్తిగారనిరి.

దానికి సమాధానముగ ఒరిస్సా విద్యామంత్రి ఇటువంటి విద్యార్థులకు ప్రాథమిక తరగతులలో మాత్రము సాధ్యము, అనుసరణీయము అయినంతవరకు మాతృభాషలలో విద్యాబోధ జరుగుటకు ఏర్పాట్లు చేయుదమని, కాని ఆపైతరగతులలో రాష్ట్రప్రాంతీయ భాషలలోనే విద్యాబోధ జరుగవలెనని విద్యామంత్రి శ్రీ లింగరాజ మిశ్రాగారు నిన్న శాసనసభలో విద్యాశాఖ డిమాండుపై శ్రీ గాదె నారాయణమూర్తిగారి విమర్శకు సమాధానముగ వెల్లడించిరి.

శాంతి క్షేమానికు పోలీసుబలం అవసరమా?

బొంబాయి, మార్చి 30: పోలీసుల యొక్కయు, మిలిటరి వారియొక్కయు సహాయంతో మాత్రము శాంతి భద్రతలను కాపాడవీలగునా? అని డా॥ రాజేంద్రప్రసాదుగారు ప్రశ్నించుకొని యిట్లు చెప్పిరి: ప్రతిక్రీస్తు, ప్రతి బుద్ధుని హృదయాంతరాళములు మారినగాని, వారు సోదరీ సోదరులవలె జీవింపవారంభించినగాని యిది సాధ్యము కాదు. భారతదేశము సాధించవలసిన పరమార్థము యిది కలదు. ఆధ్యాత్మికముగా ప్రపంచమునకు గురి పీఠము వహించి మానవులకు ధర్మబోధ గావించి మానవజాతికి సేవచేయుట భారతదేశంయొక్క పరమార్థమై యున్నది. గాంధిమహాత్ముని సిద్ధాంతములు అమోఘమైనవి గాంధిమహాత్ముడు బోధించిన సిద్ధాంతములను, ఆయన ఆచరణలో నుంచిన సిద్ధాంతములను అనుసరింపవలెనని నేను ప్రతి స్త్రీ, ప్రతి పురుషుని కోరుచున్నాను. భారతదేశము, ప్రపంచము ప్రస్తుత సమయమున అనుభవించుచున్న కష్టములను తొలగించుట కిదియొక్కటే మార్గము. ప్రతివాడు నిజమైన స్వాతంత్ర్య జీవితమును సెరప వీలగు ఉత్తమ సాంఘిక వ్యవస్థ స్థాపించుట కు స్వరాజ్య మను సాధనమాత్రమే. ప్రజాసేవ చేయుటలో హెచ్చు బాధ్యతలను తలదాల్చుటయే స్వాతంత్ర్యము. సత్యాగ్రహ సిద్ధాంతములోను, అహింసా సిద్ధాంతములోను నిర్వచించబడిన సేవామార్గమును, త్యాగమార్గమును ప్రపంచము అంగీకరించినప్పుడే ప్రపంచమునకు లాభము కలుగును.'

బొంబాయి ప్రధాని శ్రీ బి. జి. ఖేర్ గారు గాంధి మహాత్ముని ద్వితీయ శ్రాద్ధదిన సందర్భమున కాంగ్రెస్ మహా ఎన్నికలు నాహ్వానించుచు గాంధిమహాత్ముడు దేశము యొక్క ఉన్నతమంచిన నిర్మాణ కార్యక్రమ సాఫల్యమునకు కృషి చేయవలెనని ప్రజలను కోరిరి. 'మహాత్ముడు మహాబుద్ధిశాలి బాలురు మొదలు డా॥ రాజేంద్రప్రసాదువంటి మహా పురుషుల వరకు అందరు ఆయన పలుకు పొంద గలుగుచుండిరి. ఆఖరుకు సత్యము, మంచి జయించును సిద్ధాంతములో ఆయనకు అచంచలమైన విశ్వాసముండెను. ఎంత కష్ట స్థితిలో నైనను సరే ఆయన విశ్వాసము చలించకుండెను' అని బొంబాయి ప్రధాని చెప్పెను. గాంధిమహాత్ముని ద్వితీయశ్రాద్ధసందర్భమున నేటి ఉదయము కాంగ్రెస్ భవనములో సూత్రయజ్ఞము జరిగెను. ఈ యజ్ఞములో రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాదు, బొంబాయి ప్రధాని బి. జి. ఖేర్, బి. పి. సి. సి. అధ్యక్షుడు ఎస్. కె. పాటిల్, ఇంకా నూరుగురు పైగా మహాత్ములు పాల్గొనిరి.

ఇండియా-పాకిస్థాన్ సంయుక్త రక్షణ ఏర్పాట్లు

న్యూఢిల్లీ, మార్చి 30: పాకిస్థానులో కలిసి సంయుక్త రక్షణశాఖ నేర్పరచవలెనన్న ప్రతిపాదనను తాను సంతోషంతో పరిశీలిస్తానని, భారతప్రధాని పండిట్ నెహ్రూ నేడు అధికారిక శాసనసభలో చెప్పెను.

బ్రజేశ్వర్ ప్రసాద్ అడిగిన ప్రశ్నకు సమాధానంగా, ఇండియా పాకిస్థాన్ సంయుక్త రక్షణఒడంబడికలనుగూర్చి ఏమైనా చేసిన ప్రకటనను తాను చూశానని పండిట్ నెహ్రూ అన్నాడు.

త్రన్న-పాకిస్థాన్ ప్రభుత్వం సంయుక్తరక్షణ ఒడంబడికనుగూర్చి భారత ప్రభుత్వాన్ని ఏమైనా అడిగిందా?

జవాబు-అధికార పూర్వకముగానైనా అధికారంగానైనా అటువంటి దేమీ ఇంకనూ జరగలేదు. కాని సంయుక్త రక్షణసమస్య భారతపాకిస్థాన్‌లు రెండింటికీ అతిప్రధానమైంది. కాబట్టి సమయం వచ్చినప్పుడు దానిని తప్పక పరిశీలిస్తాను.

పోస్టుజవాన్ల కోర్కెలు

కాకినాడలో రాష్ట్రసభ నిర్ణయాలు

సమ్మెనోటీసు ఇచ్చుటకు నిర్ణయం

కాకినాడ, మార్చి 28 చెన్నరాష్ట్ర పోస్టు జవానుల సంఘ మహాసభ నిన్న నిన్నటి టి. యస్. రామానుజంగారి అధ్యక్షత క్రింద జరిగెను. ఉదయం పూలేగింపు అయిన తర్వాత ఎం. వి. వి. కె. రంగాచారిగారు పతాకోత్సవము జరిపిరి

సాయంకాలం మహాసభ ప్రతినిధులకు ప్రేక్షకులకు ఎం. వి. వి. కె. రంగాచారిగారు స్వాగత మొసంగిరి వారి ఉపన్యాసంలో జాతీయ, అంతర్జాతీయ పరిస్థితులలో పోస్టు పనివారలు అయినవు పట్టుబడుటేవా యు వారి విధుల నిర్వహణలో విశ్రాంతి ఆరోగ్యం గమనించకుండానే నడుపుచున్నారు. వారి కాళ్ళకు లోర్కెలు క్రమక్రమముగా గమనించాలి యను చెప్పిరి.

వి. జి. దాల్మియాగారు మహాసభను ప్రారంభించుచు 1924 నుంచి యూనియను ఎట్లు అభివృద్ధిగాంచినది వివరించిరి ప్రేడుయూనియనిజమ్ యొక్క ఉద్దేశ్యము నాకారి గడ్డకుల పెంపొందించుటయే యని, వ్యక్తిగతంగా చెయ్యలేనివి యూనియన్ సెరవేర్చగలదని చెప్పిరి పోస్టు జవాను నిజాయితీ అయిన ప్రజాసేవకు డనిరి ప్రస్తుతం వారి కర్తవ్యం నిరూపించి ఢిల్లీలో అధికారులకు వీరి యిబ్బందులు తెలియజేయబడె నియమ వారు పాసు భూతి కనపరచినయెడ తెలిపిరి. ప్రస్తుత కేంద్రప్రభుత్వంలో కొంతమంది మంత్రులు వీరి కోర్కెలకు వ్యతిరేకులైనూ న్నారనిరి. నెహ్రూ ప్రభుత్వాన్ని బలపఱచాలనిరి. పొలీకేకలు, విదేశీ దృష్టాంతాలు అనుసరించరాదనిరి. యూనియన్‌ను బలపఱచాలనిరి.

అధ్యక్షోపన్యాసము

టి. ఎస్. రామానుజంగారు అధ్యక్షోపన్యాసంలో క్రమముఖ ప్రేడుయూనియన్ నాయకులతోనూ, సామ్యవాదులతోను కలిసిన మంత్రివర్గాన్ని నెహ్రూగారు త్వరలో ఏర్పరచాలని హెచ్చరించిరి చిక్కు సమస్యలైన యుద్ధము - శాంతి - దేశసౌభాగ్యాన్ని, భద్రతను ఎదిరించే సమస్యలను సరిగా ఎదుర్కొని పరిష్కరించేందుకు అట్టి కేంద్రమంత్రివర్గ ఆవశ్యకత నిరూపించిరి. 1945 క్టోబరులో 19వ సాంవత్సరిక మహాసభ జరిగినప్పుడు పోస్టుపని వారల అభివృద్ధి నిమిత్తం ముఖ్యమైన నిర్ణయములు చేయబడినవి. పిమ్మట అఖిల భారత పోస్టుపనివారల సమ్మె జరగడం, ప్రభుత్వంలో అన్నిశాఖలలోను సానుభూతి కనపడడంమూలమున మేలే జరిగెను ప్రేడుయూనియనువారు కుట్రలు ప్రభుత్వ సౌఖర్యాలకు లేకుండా చెయ్యాలని, యిటీవల కొంతమంది రాష్ట్ర కేంద్రప్రభుత్వాల లోనివారు తలపెట్టిన సర్వీసు సంఘాల ప్రోత్సాహపఱచుట గర్హింపదగినదనియు, ఇండియాగవర్నమెంటు జీతాలకమిషనువారు స్పష్టంగా, ధారాళంగా ప్రభుత్వోద్యోగులలో ప్రేడుయూనియనిజమ్ అంగీకరించిరి ఈవిషయాన్ని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఎంత త్వరలో గుర్తిస్తే అంత మంచిది. జాతీయోన్నత్యానికి, ఆర్థిక స్వరాజ్యానికి ప్రభుత్వోద్యోగులు మనూలు కార్మిక తరగతులతో కలియుట కేమాత్రము ఆక్షేపణ యుండరాదు బ్రిటిషు ప్రభుత్వం పైదొలగిన తర్వాత ప్రభుత్వోద్యోగుల, ఉద్యోగ స్థితిగతుల అధ్యాన్నమయ్యాయని చెప్పుకొనుట కీర్తి చేసిన విషయము భారతదేశం మార్పు కాలంలో కష్టపరిస్థితిలో వున్నది జాతీయ నాయకుల యెడ మాకు పరిపూర్ణ సానుభూతి కలదు. వారిని బలపరచవలసిన విధి మనమీదవున్నది. కాని వ్యాపార అవసరాలను కార్మికవర్గము ప్రస్తుత కేంద్రప్రభుత్వం అధికారంచేబాయి నట తరవాత గమనించజాలదు. ప్రస్తుత కేంద్ర మంత్రివర్గాన్ని పెట్టుబడిదారీ విధానాన్నను రిస్తూ పనివారలకు వ్యతిరేకవర్గాలా తొక్కినదికాబట్టి నెహ్రూగారు దేశంలో ముఖ్య కార్మికసంస్థల నాయకులతోనూ, సామ్యవాదులతోనూ మంత్రివర్గమును సర్వజనులచే దేశంలో శాంతి అభ్యుదయము నెలకొల్పుటకు పనిచేయవలెను

నిమ్మట రామానుజంగారు పేకమిషను సిఫార్సులను విమర్శించారు. ఎగ్జిక్యుటివ్ ఆఫీసర్ల హెచ్చుజీతాలు తగ్గించాలనీ, క్రింది తరగతి పోస్టు పనివారల తక్కువ జీతాలు బాగా పెంచాలనీ—అట్లు చేయకయుండల భారతదేశంలో సాంఘిక జీవనంలో న్యాయము, శాంతి అనేవి ఉండవని చెప్పిరి తర్వాత పేకమిషను వారి ఆరోగ్య, విద్యాప్రణాళికలను ప్రభుత్వం వారము జాపకపోవుట శోచనీయమనిరి రాష్ట్రీయ సంవారల విషయమై పి ఎస్ జి గారు, డి. జి. గారు, తత్సంబంధ మంత్రిగారు రి సెలల కాలములో యీ విషయములు శ్రద్ధగా పరిశీలించి అనుకూల ఫలితాలు వెల్లడిచేయగలరని ఆశిస్తున్నామనిరి.

రెండవరోజు సభలో కార్యదర్శి పి. ఎస్ కృష్ణన్ సాంవత్సరిక నివేదికను చదివి యుద్ధభారత సంఘ కార్యదర్శి వి జి. దాల్మియాగారుకూడ వచ్చిరి. కాకినాడ యూనియను అధ్యక్షుడు ఎస్. బి. ఎస్. సుందరరావు, పి. హనుమంతరావు గార్లుకూడ ఉపన్యసించిరి దాల్మియా, రామానుజమ్‌గార్లు ఆంధ్రరాష్ట్ర నిర్మాణం జరిగాక వేరే యూనియనును నెలకొల్ప బడుతుందని, అంతవరకు ప్రత్యేక యూనియన్ అవసరము లేదనిరి

తీర్మానములు

పెంగుట మహాత్మాగాంధి నిర్యాణానికి సంతాప తీర్మానము చేసిరి మరొక తీర్మానములో పదిరోజుల వేతనము గాంధిశేషనలు మెమోరియలుపండు యివ్వాలన్న పోస్టు టెలిగ్రాఫ్ డైరెక్టరుగారి విజ్ఞాపన మోదించిరి వ్యక్తుల యిబ్బందుల నివారణగురించి పత్రికలే మద్రాసు రాష్ట్ర యూనియన్ అధ్యక్షు ద్వారా శాఖీయులు పనిచేయుటకి అని యుపన్యసించిరి. యుద్ధభారత సంఘ కార్యకర్తి, డైరెక్టరు జరకలిసి వ్యాపారచేసి 15 మేలో డిపార్టుమెంటువారు యూనియన్ కోర్కెలు మన్నించకపోతే చెన్నరాష్ట్ర ఘ అధ్యక్షుడు సమ్మె నోటీసు నిచ్చుటకు నిర్ణయించిరి సమ్మె 10-6-1948 ప్రారంభమయి వీరి యిబ్బందులు తీరేవరకు కొనసాగింపబడవలెననికూడ తీర్మానించిరి

సెక్రటరీ పేకమిషనువారు ఓవర్సీసు, పార్టింగు పోస్టుజవాన్ల హెచ్చుజీతాన్ని తగ్గించుటయెడ నిరసన తెలిసి, టెలిగ్రాఫ్ డిపార్టుమెంటు లెక్కస్టాఫ్‌జీతాలు టెలిగ్రాఫిస్టుల జీతాలతో సమానముగా నిర్ణయం చెయ్యాలని అన్ని అలవెన్సులు యివ్వాలని కేంద్ర ప్రభుత్వము వారిని కోరిరి.

అదనపు డిపార్టుమెంటల్ స్టాఫ్‌కు ఖాయపు ఉద్యోగములలో ఆచరణసాధ్యమయినంతవరకు చేర్చివేయవలసినదని మరొక తీర్మానము చేసిరి. భాస్కర్ పాయి సి. పద్మనాభయ్యగారు, పి హనుమంతరావు అతిథులు చప్పలలో పాల్గొన్నారు. ఎం వి కె. రంగాచారిగారు వందనము లర్పించుటతో సభ ముగిసెను.

1948 సంవత్సరానికి టి, ఎస్ రామానుజం గారధ్యక్షులుగను, కె ఎస్ గోపాలకృష్ణన్, సి బి జయుడుగార్లు పాధ్యక్షులుగను, పి ఎం కృష్ణన్ గారు కార్యదర్శిగాను ఎన్నికయిరి (స్వ వి.)

Edited, Printed & Published by S. Sambu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty St. Madras

మునిసిపల్ ఆస్తుల అపహరణము

బందరు, మార్చి 29 బందరు మునిసిపాలిటీ ఆస్తుల చోరీలు జరిగినవని నవంబరున మునిసిపల్ కౌన్సిలరు తరపాటి వెంకటేశ్వరరావుగారు జిల్లా మేజస్ట్రేటుగార్కి పంపిన పిటీషన్‌ను, విచారించుటకై మునిసిపాలిటీల డిప్యూటీ ఇన్‌స్పెక్టరు యస్. ఆర్. సంబందంపిళ్లగారు నిన్నటిదినము ఈపట్టణమునకు విచ్చేసిరి. కౌన్సిల్ హాలునందు నిన్నటిను డి విచారణ చేపట్టి పిటిషన్‌లోని సంగతులను రుజువు చేయమని వెంకటేశ్వరరావుగార్కి నోటీసు పంపినమీదట నిన్నను వెంకటేశ్వరరావుగారు హాజరై ఏవిధముగా, ఎవరెవరిని విచారించవలసినది తెల్పి స్టేటుమెంటును దాఖలుచేసిరనియు, ఇన్‌స్పెక్టరుగారు విచారణ పూర్తిచేసి ఈరోజు సదరు వెళ్లిరనియు తెలిసినది. ఈ సందర్భమునకే గతవారం రిగిన కౌన్సిలు మీటింగులో మునిసిపల్ ఆస్తుల అపహరణ మొదలగునవి విచారించి, ఎగ్జిక్యూటివు ఆఫీసరు రిపోర్టు పరిశీలనకు ఒక కమిటీ ఏర్పాటు చేయబడినది

గొడుగుపేటలోని ఒక వర్తకుడు ఉప్పు సేరు 1 కి 0-0-10 లు అమ్మవలసినది రూ 0-2-8 చొ॥న అమ్ముచుండగా ఇతనిదుకాణ పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు కె అంజనేయులుగారు వర్తకుని అరెస్టుచేసి అమ్మిన ఉప్పును స్వాధీనము చేసుకొనిరి. బందరులో ఉప్పు దొరకుట బహు కష్టముగా యున్నది దొరికినను సేరు 0-2-6 మొదలు 0-3-0 ఖరీదుకు దొరకుచున్నది. స్వ. వి

సాయిబాబా దేవాలయమునకు శంఖుస్థాపన

చీరాల, మార్చి 28: అఖిలభారత సాయిసమాజ స్థానిశాఖ కార్యకర్తలవారి యాజమాన్యమున సమాజం అధ్యక్షుడు బి. వి. నరసింహస్వామిగారు శ్రీశాయిప్రసన్న మూర్తి సౌ॥ అమ్మడుఅమ్మాళ్ గార్లచే మొన్న శ్రీ సాయిబాబాగారి దేవాలయ శంఖుస్థాపనోత్సవం జరిగెను ఉత్సవమునకువచ్చిన వారందరికి బాబా విభూతి పండ్లు, తాంబూలములు పంచిపెట్టి, క్రిందటి సాయంకాలం నరసింహస్వామి మూర్తి సౌ॥ అమ్మడు అమ్మాళ్ గార్లకు కారులో బ్యాండుమేళముతో గ్రామమంతయు వూరేగించిరి. (స్వ వి)

తత్వ విషయములు శ్రద్ధగా పరిశీలించి అనుకూల ఫలితాలు వెల్లడిచేయగలరని ఆశిస్తున్నామనిరి.

పెండరు నోటీసు

ఇందుమూలముగ తెలియచేయునదేమనగా 1948-49 సంవత్సరమునకు, చిత్తూరు జిల్లా గవర్నమెంటు రోడ్లయొక్క మరమ్మతు పనులకు రిజిస్టరు కాంట్రాక్టరులు, సీలుచేండర్లు 15-4-48 తేదీ సాయంత్రము 4 గంటలలోపుగా పంపుకొనవలెను. టెండరు షెడ్యూలు కాపి ఒక్కటింటికి 2 రూ॥ చొప్పున 8-4-48 తరువాత డి॥ ఇ॥ ఆఫీసులో యివ్వబడును

డివిజనల్ ఇంజనీరు,
హైవేస్, చిత్తూరు.

అమ్మకము

వ్రాసిన వద్ద ఎక్సుపెల్లర్లు వాటి విడి భాగములు, హల్లరు సామానులు, ధాన్యం జల్లెడలకు, పప్పు జల్లెడలకు, డిశార్టిక్టరులకు, జల్లెడరేకులు, బెల్టింగులు, (హెయిరు, కాటన్, రబ్బరు), నీటి పంపులు, పంపు సామానులు, బాల్ బేరింగులు, మొదలైనవి పరమైన ధరకు దొరకును

ఈశ్వర ట్రేడింగ్ కంపెనీ,
బెజవాడ.

2 వారాలవరకే తగ్గింపు

చేతిగడియారం రు 20-8-0 మాత్రమే.

స్విస్ తయారు. రాస్కోప్ లివర్ మూవెంటు. ఒక్కొక గడియారం 8 రోజుల గ్యారంటి. ప్రోసియం శేషు ధర రు. 20/8; మేలురకం రు 32/8, రెక్టాంగ్యులర్ కర్వు లేదా టానూషేపు రు44/8, మేలురకం రు55/8, రోల్డు గోల్డు (10 ఏళ్లు గ్యారంటీ) రు 75/8, మేలురకం రు. 80/8లు. ఈ తగ్గింపు విద్యార్థులకు మాత్రమే. టోకు ఆర్డర్లు తీసికొనబడవు. అలారం టైంపీసు రు 21/15, మేలురకము రు 25/15, శ్రేష్ఠమైనది రు 30/15.

యు. యస్. ఏ. ఫౌంటెన్ కలము. గోల్డు పాలి రు4/8, మేలిరకం రు 5/8, 14 క్యారెట్ పాలితో రు10/8, మేలిరకం రు18/-, శ్రేష్ఠమైనది రు 19/- ప్యాకింగు పోస్టేజి 0-12-0. పూర్తి రోల్డుగోల్డు లేక సిల్వర్ బాడీతో జర్మనీలో తయారైన ఫౌంటెన్ పెన్ రు. 2/1

MODEL PEN SUPPLIERS,
Post Box No. 5772, Calcutta.

విడుదల తేదికై నిరీక్షింపుడు

మురళీ పిక్చర్సువారి మహోజ్జ్వల తెలుగుపౌరాణిక చిత్రము

హాయిగొలుపు సంగీతము, అందమైన నృత్యములు, ఆబాలగోపాలమున కెరుక్కమైన కథాసంగ్రహము, అన్నివిధముల సర్వాంగసుందర మగు చిత్రరాజము.

వివరములకు

ఆంధ్ర: ఫేమస్ ఫిలిం సర్క్యూట్, నెల్లూరు.
దత్తమండలాలు: శ్రీ శాయినాథ్ టాకీ డిస్ట్రిబ్యూటర్సు, గుంతకల్.
చిత్తూరు, నార్తు & సౌత్ ఆర్కాట్, పాండిచేరి, చెంగల్ పట్ జిల్లాలకు మద్రాస్ సిటీకి
రాధా ఫిలిం డిస్ట్రిబ్యూటర్సు, పుత్తూరు. (చిత్తూరు జిల్లా)
తదితర హక్కులకు: మురళీ పిక్చర్సు, మద్రాసు 14.

ఏటేటా ప్రపంచములో!



తిరిగి 1947 లో, ప్రపంచమున ఎక్కువగా అమ్ముడుపోయినది చెవ్రలెట్. కార్లు ఉత్పత్తిఅయిన గత పదమూడు సంవత్సరములలో, పస్సెంజెండ్లు, కొటారిస్టులు ఏ యితర రకముకంటె గూడ చెవ్రలెట్లను ఎక్కువగా కొనియున్నారు. ఏటేటా, ప్రజలు, ఏ యితర రకము కారుకంటె గూడ చెవ్రలెట్లను నడుపుటకు కారణ మండితీరవలెను. అందుకు కారణము కలదు. ఏటేటా, చెవ్రలెట్ కారులవల్ల, మంచి గొప్పకారు నాణ్యత, తక్కువ ఖరీదు చేకూరును. చెవ్రలెట్ కార్లు తక్కువ ఖరీదులో గొప్ప విలువగల కార్లు.

మీ చెవ్రలెట్ డీలరును చూడుడు.

CHEVROLET

జనరల్ మోటార్సు ఇండియా లిమిటెడ్.

★ బొంబాయిలో మా ఫ్యాక్టరీనుండి షుమారు ఇరవైయేళ్ళనుండి భారతదేశపు రవాణా అక్కరలను తీర్చుచున్నాము.